4 పేజీలు 7 నయా పైసలు ANDHRA JANATHA

ఆంధ్రజనత

HYDERABAD REGD. NO. H. 634

హైద్రాబాద్, శుక్రవారం 4-12-1959

సంపాదకుడు: కె. యస్. సుబ్రహ్మణ్యం

సంపుటి 5 సంచిక 160

200177

DEPT. OF INFORMATION & PUBLIC RELATIONS GOVT. OF ANDHRA PRADESH, HYDERABAD NEWS PAPER RECORDS FILE COPY

పఠానుకోట వద్ద ప్రేలుడు ప్రమాదంలో విదేశీయుల జోక్యం?

అంబాలా, డిసెంబర్ 3

గత ఆదివారం నాడు పఠానుకోట సమీపంగా రైల్వే లైనుపై జరిగిన ప్రేలుడు ప్రమాదం విదేశ ఏజంట్లు చేసిన విద్రోహక చర్య అని ఇక్కడ విశ్వసనీయంగా తెలిసినది.

పై ప్రమాదంలో పాసింజరు ట్రైయిన్ ఇంజను, లైను దెబ్బ తినటం జరిగినది. ఇదివరలో గూడా అదే లైనుపై ప్రేలుడు సంఘటన జరిగినది.

లారీ క్రింద పడి బాలుని దుర్మరణం

హైద్రాబాద్, డిసెంబర్ 3

గోషామహాల్ స్టేడియం సమీపంలో ఈ రోజు సాయంకాలం సంజీవరెడ్డి అనే ఆరు సంవత్సరాల బాలుడు లారీ క్రింద పడి విషాదకర మైన పరిస్థితులలో మరణించాడు. కుర్రవాడు అప్పుడే బడి నుంచి తిరిగి వచ్చి పుస్తకాలు ఇంట్లోపెట్టి బయటికి పరుగెత్తుకొని వచ్చాడు. ఇంతలో లారీ క్రింద పడ్డాడు.

కాంగ్రెస్ అధ్యక్షుడుగా శ్రీ సంజీవరెడ్డి ఏకగ్రీవ ఎన్నిక

సికింద్రాబాద్‌లో ముఖ్యమంత్రికి ఘన సన్మానం

ప్రదేశ్ కాంగ్రెస్ నిర్ణయం

హైద్రాబాద్, డిసెంబర్ 3

మన ముఖ్యమంత్రి శ్రీనీలం సంజీవ రెడ్డి కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భాన్ని పురస్కరించుకుని, ఈ నెల 5 వ తేదీన ఉదయం 5-30 గంటలకు ఆయన కర్నూలు నుంచి సికింద్రాబాద్‌కు వచ్చినప్పుడు, స్టేషన్‌లో ఘనంగా సన్మానించటానికి ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నిశ్చయించినది.

శ్రీ సంజీవరెడ్డి గారికి [illegible] సన్మానాలు జరిగే సందర్భంలో మంత్రివలసిందిగా పి. సి. సి. ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ వాదులందరికీ విజ్ఞప్తి చేస్తున్నారు.

విదేశీయులకు నివాస అనుమతి పత్రాలు

నిర్బంధంగా ఉపసంహరించటానికి ప్రభుత్వ నిశ్చయం

న్యూఢిల్లీ, డిసెంబర్ 3

భారత దేశంలో నివసించే విదేశీయులందరూ తప్పనిసరిగా నివాసానుమతులు పొందాలని ప్రభుత్వం నిశ్చయించిందని ప్రధాని నెహ్రూ నేడు విలేఖరుల సమావేశంలో వివరించారు.

ఇండియాలో ఉన్న చైనా వారి ఖాతా లెక్కలు తీసుకొనబడుతున్నవన్న వార్తను ప్రధాని ఖండించారు:

విదేశీయుల రిజిస్ట్రేషను చట్టం ప్రకారం 1949 ఆగస్టు నుంచి మన దేశంలో ఉన్న విదేశీయులు అనుమతి పత్రాలను పొందనక్కర లేదని అన్నారు. కలకత్తాలో మొత్తం 30 వేల మంది చైనా వారు ఉన్నారనీ, వీరిలో 11 వేల మంది మాత్రమే తమ పేర్లను రిజిస్టరు చేయించుకున్నారనీ ప్రధాని వెల్లడించారు. చైనా వారిలోని వివిధ వర్గాలు తరచు కలహిస్తుండడం వల్ల శాంతిభద్రతల సమస్య ఉత్పన్నం అవుతున్నదనీ, అందువల్ల దేశంలో ఉన్న విదేశీయులందరూ విధిగా తమ పేర్లను రిజిస్టరు చేయించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిందనీ ప్రధాని అన్నారు.

కలకత్తాలోని ఓడల్లో పనులలో కూడా అనేక మంది చైనా వారు ఉన్నారనీ, వారు మన [illegible] లోనో తెలుసుకోవలసిన అవసరం లేదనీ ఆయన అన్నారు. [illegible] రంగాలలో భారతీయ పౌరులు [illegible] చైనా, ఇతర విషయాలలో చైనా పౌరులు [illegible] ప్రవర్తిస్తున్నారని ప్రధాని అన్నారు. ఈ విషయమై [illegible] విలేఖరి వివరణలు కోరగా [illegible] కొందరు ఫారోజా [illegible] మరి కొందరు పెకింగ్ [illegible] చేస్తున్నారని ప్రధాని అన్నారు.

కామన్వెల్త్ పౌరులకు సంబంధించినంత వరకు భారత దేశంలో నివసించడానికి ఎటువంటి అనుమతులు అవసరం లేదని విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ దత్ అన్నారు.

ఎ. ఐ. సి. సి. ప్రకటన

బెంగుళూర్ మహా సభలో అధికార బాధ్యతల స్వీకరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 3

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డి కాంగ్రెస్ అధ్యక్ష పదవికి పోటీ లేకుండా ఎన్నికైనటు నేడు ప్రకటించారు.

ఈ విషయాన్ని ప్రకటిస్తూ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, రిటర్నింగ్ ఆఫీసరు అయిన శ్రీ సాదిక్ అలీ బెంగుళూరు కాంగ్రెస్ మహాసభల సమయంలో శ్రీ సంజీవరెడ్డి శ్రీమతి ఇందిరా గాంధీ నుంచి అధికార బాధ్యతలను స్వీకరిస్తారని అన్నారు. బెంగుళూరు మహాసభలకు శ్రీ సంజీవరెడ్డి అధ్యక్షత వహిస్తారు.

అధ్యక్ష పదవికి మొదట శ్రీమతి ఇందిరా గాంధీ, సేఠ్ గోవిందదాస్ (మధ్యప్రదేశ్), శ్రీ ఎం. ఎం. చౌదరి (అస్సాం), శ్రీ కె. హనుమంతయ్య (మైసూర్) పేర్లు కూడా ప్రతిపాదించబడినవి. కాని వారంతా తమ అభ్యర్థిత్వాలను ఉపసంహరించుకొన్నారు.

సంగ్రహ జీవిత చరిత్ర

శ్రీ సంజీవరెడ్డి 1913 మే 19 వ తేదీన అనంతపురంలో జన్మించారు. ఆయన ప్రాథమిక విద్యాభ్యాసం అడయార్ (మద్రాస్)లో జరిగినది. తర్వాత ఆయన అనంతపురం ఆర్ట్స్ కాలేజీలో చదివారు. 1931 లో 18 సంవత్సరాల వయస్సులోనే శ్రీ రెడ్డి మహాత్మా గాంధీ పిలుపుమేరకు విద్యాభ్యాసానికి స్వస్తిచెప్పి జాతీయోద్యమంలో చేరారు.

ఆనాటి నుంచి నేటివరకు ఆయన రాజకీయాలలో నిర్విరామ పరిశ్రమ చేస్తూనే ఉన్నారు.

1938లో ఆయన ఆంధ్ర ప్రాంతీయ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనారు. ఎనిమిదేళ్లు ఆ పదవిని నిర్వహించారు.

1940లో వ్యక్తిగత సత్యాగ్రహంలో పాల్గొన్నారు. 1942 మార్చి వరకు జైల్లో ఉన్నారు. 1942లో విడుదల చేయబడి తిరిగి వెంటనే అరెస్టు చేయబడ్డారు.

1949లో అనంతపురం నుంచి మద్రాస్ అసెంబ్లీకి ఎన్నికైనారు. 1949 లో శ్రీ కుమార స్వామి రాజా మంత్రి వర్గంలో మద్యనిషేధ మంత్రిగా పని చేశారు. 1951 లో ఆంధ్ర ప్రాంతీయ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికై మంత్రి పదవిని వదులు కొన్నారు.

1953 అక్టోబర్ 1 వ తేదీన ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం స్థాపించ బడినప్పుడు ప్రకాశం మంత్రి వర్గంలో ఉప ముఖ్యమంత్రిగా పని చేశారు.

1955 లో మధ్యకాల ఎన్నికలలో గెల్చి శ్రీ గోపాల రెడ్డి మంత్రి వర్గంలో కూడా ఉప ముఖ్యమంత్రిగా పని చేశారు.

1956 నవంబర్ ఒకటవ తేదీన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం అవతరించినప్పుడు విశాలాంధ్ర తొలి ముఖ్యమంత్రి అయ్యారు.

1957 జనరల్ ఎన్నికలలో కాంగ్రెస్‌కు ఘన విజయం సాధించారు.

మూడేళ్ల పాటు రాష్ట్రానికి నాయకత్వం వహించి ఇప్పుడు సంస్థ కోసం అధికారాన్ని వదులు కొంటున్నారు. శ్రీ సంజీవరెడ్డిగారు పార్టీ ప్రయోజనాలకోసం పదవిని వదలుకోవటం ఇది మొదటి సారికాదు. 1951లో మద్రాసు ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నప్పుడు కూడా ఒకసారి ఇలాగే పదవీ విరమణ చేశారు.

ఎ. ఐ. సి. సి. అధ్యక్షుడుగా ఎన్నికైన మన ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి

రాష్ట్రపతి ప్రసాద్ జన్మదినోత్సవం

న్యూఢిల్లీ, డిసెంబర్ 3

రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ నేడు తన 76 వ జన్మదినోత్సవాన్ని ప్రశాంతంగా జరుపుకున్నారు.

ప్రధాని నెహ్రూ, ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్, కేంద్ర మంత్రులు, ఇతర ప్రముఖులు డాక్టర్ రాజేంద్రప్రసాద్‌కు కలుసుకుని అభినందనలు తెలియజేశారు.

వేతనాల కమిషన్ సిఫార్సులు

ఐ. ఎన్. టి. యు. సి. అధ్యక్షుని హర్షం

న్యూఢిల్లీ, డిసెంబర్ 3

రెండవ వేతనాల కమిషన్ ముఖ్య సిఫార్సులను ప్రభుత్వం అంగీకరించినందుకు ఐ.ఎన్.టి.యు.సి. అధ్యక్షుడు శ్రీ జి. రామానుజం నేడు హర్షాన్ని ప్రకటించారు. అయితే ఉద్యోగుల దృక్పథంతో చూచినప్పుడు కమిషన్ సిఫార్సులు ఆశించినంత [illegible] లేవని కూడా అన్నారు.

రాష్ట్రపతికి హోచిమిన్ అభినందన

న్యూఢిల్లీ, డిసెంబర్ 3

రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ 76వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని వియత్నాం అధ్యక్షులు ఆయనకు అభినందన సందేశాన్ని పంపారు.

భారతదేశంపై చైనా దురాక్రమణ

ప్రతిఘటనకు మాజీ సైనికుల సంసిద్ధత

భోపాల్, డిసెంబర్ 3

భారత దేశంపై జరిగే విదేశ దురాక్రమణను ప్రతిఘటించడానికి తాము సేవ చేయగలమని భోపాల్ లోని మాజీ సైనికులు నేడు తీర్మానించారు. నేడు జరిగిన భోపాల్ జిల్లా మాజీ సైనికుల సమావేశంలో ఈ తీర్మానం చేయబడింది. భోపాల్‌లో మొత్తం 6 వేల మంది మాజీ సైనికులు ఉన్నారు. ఈ సైనికుల సమావేశంలో మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కట్జూ, విద్యామంత్రి శ్రీ డి. సి. శర్మలు ప్రసంగించారు.

నడి సముద్రంలో నడిచే నావలకు బొంబాయి, కలకత్తా, మద్రాస్ రేవులతో రేడియో, టెలిఫోన్ సౌకర్యాలు కల్పించ బడినాయి.

"నేపాల్ ప్రధాని వ్యాఖ్య సరియైనదే"

ప్రధాని నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 3

నేపాల్‌పై దురాక్రమణ జరిగితే అది భారత దేశంపై దురాక్రమణగా పరిగణించ గలమని తాను లోగడ చేసిన ప్రకటనపై నేపాల్ ప్రధాని శ్రీ బి. పి. కోయిరాలా చేసిన వ్యాఖ్య సరియైనదని ప్రధాని నెహ్రూ నేడు ఇక్కడ విలేఖరుల గోష్ఠిలో ప్రకటించారు.

కొద్ది రోజుల క్రితం శ్రీ నెహ్రూ ప్రకటనపై నేపాల్ ప్రధాని క్రింది విధంగా వ్యాఖ్యానించారు:

"నేపాల్‌పై దురాక్రమణ జరిగి, నేపాల్ ఇండియా సహాయాన్ని అర్థించిన పక్షంలో, ఇండియా సహాయం వంపగలదని శ్రీ నెహ్రూ చేసిన ప్రకటన స్నేహ భావాన్ని సూచిస్తుంది".

శ్రీ నెహ్రూ నేడు విలేఖరుల గోష్ఠిలో ఇంకా ఇలా అన్నారు:

"ఇండియా ఏక పక్షంగా చర్య తీసుకొనే ప్రసక్తే లేదు. మిత్రదేశంగా వ్యవహరిస్తూ, ప్రమాద పరిస్థితులలో ఒకరికొకరు సహాయకరంగా ఉండటానికి సంబంధించిన విషయమిది."

1950 సంవత్సరంలో ఇండియా, నేపాల్ దేశాల మధ్య జరిగిన స్నేహ ఒప్పందంలో మొదటి రెండు ప్రకరణాలను శ్రీ నెహ్రూ చదివారు.

తర్వాత ఉభయ దేశాల మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలలో దిగువ విషయాన్ని కూడా ఆయన చదివారు:

"ఇండియా, నేపాల్ దేశాలలో ఒక దేశంపై దురాక్రమణ జరిగిన పక్షంలో రెండవ దేశం సహించదు. అలాంటి ప్రమాదమేదైనా సంభవించిన పక్షంలో ఉభయ దేశాలు సంప్రతించుకుని సలహా పొందడం జరుగుతుంది."

శ్రీ నెహ్రూ తాను సైనిక భాషను ప్రయోగించ లేదని అన్నారు. రెండు మిత్రదేశాల మధ్య హామీ వంటిదది. నేనేదో కొత్త విషయాన్ని ప్రకటిస్తున్నానని నాకు అనిపించ లేదు. నా ప్రకటనపై శ్రీ కోయిరాలా సరిగ్గా వ్యాఖ్యానించారు. ఇండియా గాని మరో దేశం గాని ఏక పక్షంగా చర్య తీసుకొనే ప్రసక్తే లేదు. ఇది రెండు మిత్ర దేశాలకు సంబంధించిన విషయం. ఒకరి కొకరు సహాయం చేసుకొనే వ్యవహారం అని శ్రీ నెహ్రూ అన్నారు.

ఉభయ దేశాల మధ్య 1950లో జరిగిన ఒప్పందం శాశ్వతమైనదనీ, నిర్ణీత గడువు లేదనీ విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ దత్ విలేఖరులతో అన్నారు.

చైనా సమాధానం రాలేదట

సరిహద్దు సమస్యపై తాను చేసిన ప్రత్యామ్నాయ ప్రతిపాదనలకు చైనా నుంచి సమాధానం రాలేదనీ, అయితే లడక్‌లో పట్టుబడిన భారత ఖైదీల పట్ల తాము సరిగానే ప్రవర్తించినట్టు చైనీస్ ప్రభుత్వం నుంచి లేఖ వచ్చినదనీ శ్రీ నెహ్రూ తెలియ జేసారు.

చైనా, ఇండియా సరిహద్దు సమస్యపై బాండుంగ్ దేశాల సమావేశం జరగాలని కంబోడియా ప్రధాని చేసిన సూచనను శ్రీ నెహ్రూ త్రోసిపుచ్చారు. అటువంటి సమావేశానికి ఇది సరియైన సమయం కాదనీ, అట్టి సమావేశం వల్ల సరిహద్దు సమస్య పరిష్కారం కాదనీ శ్రీ నెహ్రూ అన్నారు.

75 నిమిషాలసేపు జరిగిన విలేఖరుల గోష్ఠిలో ఐసెన్‌హోవర్ పర్యటన, విదేశీయులకు నివాస, అనుమతి పత్రాలు, బొంబాయి సమస్య మొదలైన విషయాలపై కూడా శ్రీ నెహ్రూ ప్రసంగించారు.

బొంబాయి సమస్యపై అఖిల పక్ష సమావేశం

ఆచరణ సాధ్యం కాదని ప్రధాని అభిప్రాయం

న్యూఢిల్లీ, డిసెంబర్ 3

బొంబాయి విభజన సమస్యపై అన్ని పక్షాల నాయకులు సమావేశమై అందరికీ అంగీకార యోగ్యమైన నిర్ణయాలను చేయాలని సంయుక్త మహారాష్ట్ర సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ యస్ యమ్. జోషి చేసిన ప్రతిపాదన ఆచ

(మిగతా 4వ పేజీలో)

ఆదిలాబాద్ వ్యవహారంపై సమగ్ర విచారణ

జిల్లా పరిషత్తు అధ్యక్ష, ఉపాధ్యక్షులు రాజీనామా చేయాలని శ్రీ పి.రంగారెడ్డి ఆదేశం

("ఆంధ్ర జనత" విలేఖరి)

హైద్రాబాద్, డిసెంబర్ 3

ఆదిలాబాద్ జిల్లా పరిషత్తు అధ్యక్ష, ఉపాధ్యక్ష ఎన్నికలలో, ప్రదేశ్ కాంగ్రెస్ ఆదేశాలను ధిక్కరించి, పార్టీ అధికార అభ్యర్థులను ఓడించిన శ్రీ రంగారావు పల్సీకర్‌ను, శ్రీ రామచంద్రరావు అన్నాజీని పదవులకు వెంటనే రాజీనామా చేయవలసిందిగా ఆదేశిస్తున్నట్టు పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ పిడతల రంగారెడ్డి నేడు ఇక్కడ ప్రకటించారు.

ఆదిలాబాద్ జిల్లా పరిషత్తు ఎన్నికలలో క్రమశిక్షణ ఉల్లంఘించ బడటం చాలా తీవ్రమైన విషయమనీ, ఈ వ్యవహారంలో ఎవరు బాధ్యులనే విషయమై సమగ్ర విచారణ జరగ గలదనీ శ్రీ రంగారెడ్డి అన్నారు.

ఆదిలాబాద్ జిల్లా పరిషత్తు ఎన్నికల వ్యవహారం ఎలా జరిగినదీ, ఎవరు బాధ్యులు అనే విషయమై విచారణ జరగవలసి ఉన్నప్పటికీ, పి. సి. సి. ఆదేశాన్ని ధిక్కరించి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడైన శ్రీ రంగారావు పల్సీకర్ పార్టీ అధికార అభ్యర్థి శ్రీ నరసారెడ్డిని ఓడించాడన్న విషయం మట్టుకు నిజమని శ్రీ రంగారెడ్డి అన్నారు.

సమగ్ర విచారణ

పరిషత్తు ఎన్నికల గూర్చి ఉభయ పక్షాలు చేస్తున్న పత్రికా ప్రకటనలను ఆయన దృష్టికి తెచ్చి నందట, ఉభయ పక్షాల నుంచి తనకు ఫిర్యాదులు వచ్చాయని ఆయన అన్నారు. ఉభయ పక్షాలు చేస్తున్న ఫిర్యాదులు, ఆరోపణలను బట్టి ఇది చాలా తీవ్రమైన విషయమని స్పష్టమౌతున్నదనీ, అందువల్ల క్రమశిక్షణను ఎవరు ఉల్లంఘించారనే విషయమై సమగ్ర విచారణ జరగ గలదనీ ఆయన అన్నారు.

కాంగ్రెస్ అధికార అభ్యర్థి శ్రీ నరసారెడ్డి ఓడి పోవటం విచారకరమైన విషయమనీ, పార్లమెంటులోనూ, శాసన సభలోనూ సభ్యులైన ఒక ముఖ్య నాయకుణ్ణి పార్టీ విప్‌ను ఉల్లంఘించటానికి పూనుకోవటం తమకు విస్మయం కలిగించినదని ఆయన అన్నారు.

"ఆదిలాబాద్ జిల్లా పరిషత్తు కాంగ్రెస్ పార్టీలో జరిగిన క్రమశిక్షణా ఉల్లంఘన చర్య వంటి మరో ఘోరమైన విషయం ఉండదు. బాధ్యత గల కాంగ్రెస్ వాదులు – వారెవరైనా సరే – అలా ప్రవర్తించడం కాంగ్రెస్ సంస్థ గౌరవ ప్రతిష్ఠలకు భంగకరం" అని ఆయన అన్నారు.

శ్రీ రంగారెడ్డి నేటి ఉదయమే నగరానికి తిరిగి వచ్చారు.

ఆదిలాబాద్ జిల్లా పరిషత్తు అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులకు ఎన్నికైన శ్రీరంగారావుపల్సీకర్, శ్రీ రామచంద్ర రావు అన్నాజీలను పదవులకు రాజీనామాలను ఇవ్వవలసిందిగా కోరిన తర్వాత భవిష్యత్ కార్యక్రమాన్ని ఆలోచించ గలనని ఆయన తెలియజేసారు.

అణ్వస్త్ర ప్రయోగాల నిషేధం

జెనీవా చర్చల పట్ల ఐసెన్‌హోవర్ ఆశాభావం

వాషింగ్టన్, డిసెంబర్ 2

అణ్వస్త్ర ప్రయోగాల నిషేధాన్ని గురించి త్వరలో జెనీవాలో జరుగనున్న సమావేశం వల్ల నిశ్చితాత్మక ఫలితాలు సిద్ధించగలవని అమెరికా ఆశిస్తున్నదని అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ నేడిక్కడ అన్నారు. కొద్ది నెలల పూర్వం పరిస్థితులకంటె ఇప్పటి పరిస్థితులు ఎక్కువ ఆశాభావాన్ని కలుగజేస్తున్నాయని ఆయన అన్నారు.

భూగర్భంలో జరిగే అణ్వస్త్ర ప్రయోగాలను గుర్తించే విధానాలను గురించి తూర్పు, పశ్చిమదేశాల శాస్త్రవేత్తలు ప్రస్తుతం జరుపుతున్న చర్చలకు అమెరికా అధికప్రాధాన్యాన్ని ఇస్తున్నదని కూడా ఆయన అన్నారు.

సుడాన్‌లో తిరుగబాటుదార్ల ఉరితీత

ఖార్టూం, డిసెంబర్ 2

ఈ మధ్య సుడాన్‌లో జరిగిన తిరుగుబాటులో పాల్గొన్న 5గురు నాయకులు నేటి ఉదయం ఉరితీయ బడ్డారు. ఈ కుట్రలో పాల్గొన్న మరో 4 గురికి యావజ్జీవిత ఖైదు విధించబడింది.

ఆస్పత్రి నుంచి ఇరాక్ ప్రధాని కాశిం విడుదల

బాగ్దాద్ డిసెంబర్ 2

అక్టోబర్ 7వ తేదీన తుపాకి కాల్పుల వల్ల గాయపడి ఆస్పత్రిలో చేరిన ఇరాక్ ప్రధాని అబ్దుల్ కరీం కాశిం రేపు ఆస్పత్రి నుంచి విడుదల కాగలరు.

తాను చికిత్స పొందుతున్న ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ప్రధాని కాశిం ఈ విషయాన్ని వెల్లడించారు.

కాశిం చాలా పుష్టిగానూ, ఉల్లాసంగానూ కనిపించారు.

గత మార్చిలో తిరుగుబాటును ఇతర అల్లర్లను ప్రోత్సహించిన ప్రతీపశక్తులే తనపై హత్యా ప్రయత్నాన్ని జరిపాయనీ, ఇరాక్‌లో అంతర్యుద్ధాన్నీ, విభేదాలను రెచ్చగొట్టడానికి సిరియా ఏర్పాటు చేసిన 5 రహస్య కేంద్రాలు కనుగొనబడ్డాయనీ ఆయన అన్నారు.

విద్యార్థులలో విభేదాలను రెచ్చగొట్టడానికి కృషి జరుగుతున్నదనీ, సంయుక్త విద్యార్థి సంస్థ కార్యకలాపాలు దేశ వ్యతిరేకంగా ఉన్నాయనీ ఆయన అన్నారు.

తుకేర్‌గ్రామ్ వద్ద భారత-పాక్ సరిహద్దు

యథాతథంగా ఉండాలని సర్వే అనంతరం నిర్ణయం

కరీంగంజ్, డిసెంబర్ 3

భారతగ్రామం తుకేర్‌గ్రామ్‌కు 1 మైళ్ళ దూరంలో ఉన్న సరిహద్దు రేఖ యథాతథంగా ఉండాలని కరీంగంజ్ (ఇండియా), జాకిగంజ్ (పాకిస్తాన్) సబ్ డివిజనల్ అధికారులు తుకేర్‌గ్రామ్ వద్ద సంయుక్త సర్వేజరిపి అనంతరం నిర్ణయించినట్టు తెలుస్తున్నది. 16 మాసాల క్రితం పాకిస్తాన్ ఆక్రమించుకున్న తుకేర్‌గ్రామమ్ గత నవంబర్ 17 వ తేదీన ఇండియాకు అప్పగించబడినది.

ఢిల్లీలో నూత్న పాక్ హైకమిషనర్

కరాచీ, డిసెంబర్ 3

ప్రముఖ కరాచీ న్యాయవాది [illegible] ఎ. కె. బ్రోహి న్యూఢిల్లీలో నూతన పాకిస్తాన్ హైకమిషనర్‌గా నియమించబడినట్టు నేడిక్కడ అధికారికంగా ప్రకటించారు.

గ్రీస్ వ్యవహారాలలో రష్యా జోక్యం

ప్రధాని కాన్‌స్టంటైన్ ఆరోపణ

ఏథెన్స్, డిసెంబర్ 2

గ్రీస్ అంతరంగిక వ్యవహారాలలో కలుగజేసుకొని ఆదేశాన్ని రష్యా బెదిరిస్తున్నదని గ్రీస్ ప్రధాని కాన్‌స్టంటైన్ నేడు విమర్శించారు. స్వతంత్ర, ప్రజాస్వామ్య సిద్ధాంతాల పట్ల విశ్వాసం కలిగిన గ్రీసు ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి మైనారిటీ వర్గమైన కమ్యూనిస్టులను కృశ్చేవ్ రెచ్చగొడుతున్నారని ఆయన అన్నారు. గ్రీస్‌లో జరిగే కమ్యూనిస్టుల తిరుగుబాటును రష్యా నమర్థించ డానికి ప్రయత్నించిందని కూడా ఆయన ఆరోపించారు.

వాపి, డిసెంబర్ 3

దామన్ నుంచి భారత దేశంలో దొంగతనంగా చేరవేస్తున్న 98 చేపగాయాలను భారత సరిహద్దు పోలీస్ నేడు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు 10 వేల రూపాయలు.

తాజావార్తలు

కరాచీ, డిసెంబర్ 3

వస్తు మార్పిడి వాణిజ్యానికి సంబంధించిన పరిమిత చెల్లింపు ఏర్పాట్ల విషయమై భారత, పాకిస్తాన్ దేశాల మధ్య నేడిక్కడ ఒప్పందం కుదిరినది.

బొంబాయి విభజనకు వర్కింగ్ కమిటీ అంగీకారం

న్యూఢిల్లీ, డిసెంబర్ 3

ద్విభాషా బొంబాయి రాష్ట్రాన్ని విభజించి ప్రత్యేక మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలను ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనను కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నేడు ఆమోదించినది.

దీనికి సంబంధించి రేపు లాంఛనప్రాయంగా ఒక తీర్మానం ఆమోదించబడుతుంది.

బొంబాయి ద్విభాషా రాష్ట్ర విభజనకు సంబంధించిన సమస్యలను పరిశీలించటానికి గాను కాంగ్రెస్ అధిష్ఠాన వర్గం నియమించిన 9 మంది సభ్యుల ఉపసంఘం నేడు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీకి నివేదిక సమర్పించినది.

హోం మంత్రి పండిట్ పంత్ అధ్యక్షత వహించిన ఈ సంఘం నేడు ఒక గంటసేపు సమావేశమైనది. ప్రధాని నెహ్రూ నివాసంలో సమావేశమైన తున్న వర్కింగ్ కమిటీకి సంఘం నివేదిక సమర్పించినది.

ఫిబ్రవరిలో కేరళ ఎన్నికలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 3

కేరళ ఎన్నికలు 1960 ఫిబ్రవరి ఆరంభంలో జరగవచ్చునని రాజ్యసభలో న్యాయశాఖ ఉపమంత్రి శ్రీ ఆర్. ఎం. హజార్‌నవీస్ నేడు చెప్పారు.

దుర్గాపూర్‌లో అనుమతి లేని విదేశీయులు

పోలీసు వర్గాల వెల్లడి

దుర్గాపూర్, డిసెంబర్ 3

దుర్గాపూర్‌లో సక్రమమైన ప్రయాణానుమతి పత్రాలు కాని, విసాలు కాని లేని 100 మంది విదేశీయులు ఉన్నట్లు పోలీసులు కనుగొన్నారు. వీరు వివిధ కంట్రాక్టర్ల వద్ద ఉద్యోగాలు చేస్తున్నారు.

వీరందరూ డిశంబరు 29 లోగా దుర్గాపూర్‌ను విడిచి వెళ్ళిపోవలసినదిగా పోలీసులు ఉత్తర్వు చేశారు. గత ఆరు నెలలలోనూ అసన్‌సోల్, బరన్‌పూర్, జమురియా, కుల్టి, రాణిగంజ్, దుర్గాపూర్ ప్రాంతాలలో సక్రమమైన ప్రయాణానుమతి పత్రాలు లేని 200 మంది విదేశీయులు అరెస్టు చేయబడినట్లు కూడా పోలీసు వర్గాల ద్వారా తెలుస్తున్నది. వీరందరినీ దేశం నుంచి పంపివేయడం జరిగింది.

న్యూయార్కు పత్తి

న్యూయార్క్, డిసెంబర్ 3

నిన్నటి ముగింపు ధర	32.98
నేటి ప్రారంభ ధర	32.98

వికారినామ సంవత్సరం

శుక్రవారం, డిసెంబర్ 4, 1959

మార్గశిర శుద్ధ పంచమి

పంచమి రా॥ 3-45

ఉ. షా. మ॥ 1-19

వర్జ్యం సా॥ 5-9 మొ॥ 6-41 కు

ఆంధ్రజనత

టెలిఫోన్ నెంబరు : 4960

శుక్రవారం, డిసెంబర్ 4, 1959

రిక్షా డ్రైవర్ల సమస్యలు

త్రైయోజన స్థాపనకు కంకణం

కట్టుకున్న మన దేశంలో ప్రభుత్వాలు రిక్షా డ్రైవర్ల నికృష్ట పరిస్థితులను గురించి ఏమీ పట్టించుకోకపోవటం నిజంగా ఎంతైనా శోచనీయం. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ సమస్యను పూర్తిగా అలక్ష్యం చేస్తున్నది.

రిక్షా డ్రైవర్ల కడగండ్లు చెప్పనలవి కాదు. ఒక పక్కన పోలీసుల జులుం. మరొక ప్రక్కన యజమానుల దోపిడీ. ఆరోగ్యానికా దెబ్బ. ఆదాయానికి గ్యారంటీ లేదు. ఇదీ వారి దుర్భర స్థితి.

రిక్షా డ్రైవర్లు ఇన్ని బాధలతో నిత్యం సతమత మౌతున్నారు కనుకనే, రాష్ట్రంలో తరుచు (ఎక్కడో అక్కడ) వారికీ, ఇతరులకు ఘర్షణ సంభవిస్తున్నది. హైద్రాబాద్‌లో ఆ మధ్య పెద్ద గొడవ జరిగింది. అటు తర్వాత విజయవాడలో ఈ సమస్య మూలంగా చాలా అశాంతి చెలరేగినది. ఇలాగే అనేక చోట్ల ఏదో ఒక రూపంలో ఈ సమస్య ప్రత్యక్ష మౌతూనే ఉన్నది. ఇప్పుడు సూర్యాపేటలో రిక్షా డ్రైవర్లు నమ్మె సాగిస్తున్నారు.

సూర్యాపేట వంటి చిన్న పట్టణంలో, బేరాలు అంతగా రాని ఆ ప్రాంతంలో రిక్షాకు రోజుకి రూపాయిన్నర చొప్పున కిరాయి వసూలు చేయటం దారుణం కాదా? అన్యాయం కాదా? రిక్షా డ్రైవర్ ఇంత హెచ్చుగా యజమానికి కిరాయి చెల్లిస్తున్నప్పుడు, సంసారాన్ని పోషించుకొనటానికి అతనికి ఏమి మిగులుతుంది? అతడు తన ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోగలుగుతాడు? నిజానికి, కిరాయి ఎంత హెచ్చుగా ఉంటే, అతని ఆరోగ్యం అంత దారుణంగా దెబ్బ తింటుంది.

రిక్షా సమస్యను పరిష్కరించటానికి బదులు ప్రభుత్వాలు దీని పట్ల ఒక ఒంటి ధోరణిని ప్రదర్శిస్తున్నవి. అంటే ఏమిటంటే రిక్షాలను లీసివేయాలనటం. ఇది ఆచరణ పరిష్కార మార్గం కాదేమో. రోగం వస్తే రోగిని చంపేయటం చికిత్స అనిపించుకుంటుందా? పైగా, రిక్షాలను ఎత్తివేయటం జరిగితే, నిరుద్యోగ సమస్య మరింత తీవ్ర రూపం ధరించటం, సామాన్య ప్రజలకు వాహన సౌకర్యం లభించక పోవటం అనే గండు అనర్థాలు సంభవిస్తాయి. అందుచేత, రిక్షాలను లీసివేయటం అన్నది ఎప్పట్లో సాధ్యం కాని పని, తలపెట్టరాని విషయం.

జీతభత్యాలు, పని గంటలు మున్నగు విషయాలలో ఫ్యాక్టరీ కార్మికులకు చట్టరీత్యా రక్షణ కల్పించినప్పుడు, [illegible] జరగకుండా చూడటానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవలదా? ఇది అసాధ్యమైన పనా? తలపెట్టరాని సంగతా?

సూర్యాపేటలో రిక్షా డ్రైవర్ల సమ్మె

నల్గొండ, డిసెంబర్ 3

సూర్యాపేట పట్టణంలో గత నవంబర్ 29 వ తేదీ నుంచి 100 మంది రిక్షా డ్రైవర్లు సమ్మె చేస్తున్నారు.

రిక్షా అద్దెను 1-50 రూపాయల నుంచి 1-25 రూపాయలకుతగ్గించాలనీ, చిన్న తరహా రిక్షాలను రిక్షా యజమానులే భరించాలనీ రిక్షా డ్రైవర్లు ఆందోళన సాగిస్తున్నారు.

ఆదివారం నాడు మాత్రం రిక్షా అద్దెకు తగ్గించటానికి యజమానులు అంగీకరించారనీ, అయితే రిక్షా డ్రైవర్లు అందుకు అంగీకరించక సమ్మె సాగిస్తున్నారనీ చెప్పబడుతున్నది.

వేతనాల సంఘం సిఫార్సులు అసంతృప్తికరం

కేంద్ర ఉద్యోగుల సంఘం నాయకుని ప్రకటన

మద్రాసు, డిసెంబర్ 1

వేతనాల సంఘం ముఖ్య సిఫార్సులు 20 లక్షల ముది కేంద్ర ప్రభుత్వోద్యోగులకు ఆశాభంగం కలిగించేవి గా ఉన్నాయని కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ జాత్‌పాయ్ ఎమ్.పి., నేడిక్కడ వ్యాఖ్యానించారు.

వేతనాల సంఘం నివేదికలోని సిఫార్సులు అప్పుడప్పుడు పత్రికలవారికి తెలియటం కావాలని జరిగిన పనేనని, ఉద్యోగులు హఠాత్తుగా నిరాశ చెందకుండా చేయటానికి గాను సిఫార్సులు హాస్యంగా పత్రికలకు వెల్లడించ బడ్డాయని ఆయన అన్నారు.

దుర్గాపూర్ కర్మాగారంలో మొదటి కొలిమి

ప్రారంభోత్సవానికి బ్రిటిష్ మంత్రికి ఆహ్వానం

న్యూఢిల్లీ, డిసెంబర్ 2

దుర్గాపూర్ ఉక్కు కర్మాగారంలో తొలి కొలిమికి వచ్చే నెల 29 వ తేదీన ప్రారంభోత్సవం జరుగుతోంది. ఆ ఉత్సవానికి హాజరు కావలసిందని బ్రిటిష్ కామన్‌వెల్తు సంబంధాల మంత్రి, సి. జె. ఎమ్. ఆర్‌పోర్ట్‌ను భారత ప్రభుత్వం ఆహ్వానించింది.

భారత ప్రభుత్వంతో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు, "ఇస్కాన్" అని సామాన్యంగా వ్యవహరించ బడుతున్న బ్రిటిష్ వ్యాపార సంస్థల కూటమి దుర్గాపూర్‌లో ఉక్కు కర్మాగారాన్ని నెలకొల్పుతోంది.

ఆర్‌పోర్ట్ వచ్చే నెల 20 వ తేదీన భారత ప్రభుత్వ అతిథిగా యిక్కడికు వస్తారు. భారత దేశంలో 12 రోజులుండి కలకత్తా న్యూఢిల్లీ, బొంబాయి, అహమదాబాద్, హైద్రాబాద్, మద్రాస్ నగరాలు సందర్శిస్తారు.

మధ్య భారతంలో బాక్సైట్ గనులు

భూగర్భ పరిశోధన సర్వే అంచనా

న్యూఢిల్లీ, డిసెంబర్ 2

బీహార్, మధ్య ప్రదేశ్, రాజస్థాన్‌లలో 21,000,000 టన్నుల మేలిరకం బాక్సైట్ ఖనిజం దొరకగలదని భారత భూగర్భ పరిశోధనలవల్ల తెలిసింది. ఈ గనులు 22 డిగ్రీలు-25 డిగ్రీలు అక్షాంశ రేఖలకూ, 76 డిగ్రీలు - 85 డిగ్రీలు రేఖాంశాలకూ మధ్యగల బీహార్, మధ్య ప్రదేశ్, రాజస్థాన్‌లకు చెందిన 141,000 చ. మైళ్ల ప్రాంతంలో దొరకగలదనీ, యీ నిలవలు వాస్తవానికి ఇంకా చాలా హెచ్చుగానే వుండవచ్చుననీ కూడా ఆ సంస్థ యిటీవల ప్రకటించిన నివేదికలో తెలియపర్చబడింది.

దండకారణ్య ప్రాంతంలో భూముల కేటాయింపు

కలకత్తా, డిసెంబర్ 2

దండకారణ్యం ప్రాజెక్టు ప్రాంతంలోని భూములను మాజీ సైనికులకు కేటాయించవలసిందని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం చేసిన అభ్యర్థనను కేంద్ర ప్రభుత్వం తిరస్కరించినట్లు తెలుస్తున్నది

దండకారణ్య ప్రాంతంలో పాకిస్తాన్ నిర్వాసితులకు పునరావాసం కల్పించడం, ఆ ప్రాంతంలోని వెనుకబడిన జాతులను ప్రోత్సహించడం ప్రభుత్వ లక్ష్యాలనీ, అందు వల్ల మాజీ సైనికులకు భూములను కేటాయించడం సాధ్యపడదనీ పునరావాస మంత్రిత్వ శాఖ విడుదల చేసిందని తెలుస్తున్నది.

ప్రస్తుతానికి చక్కెర పరిశ్రమ జాతీయకరణ జరగదు

లోక్‌సభలో ఆహార మంత్రి పాటిల్ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 3

దేశంలో చక్కెర పరిశ్రమను ప్రస్తుతానికి జాతీయం చేయటం జరగదని కేంద్ర ఆహార మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నేడు లోక్‌సభలో ఖండితంగా ప్రకటించారు.

చక్కెర ఉత్పత్తిని పెంచుకుంటే రైతులు సహకార సంఘాలకు లైసెన్సులు ఇచ్చే విధానం కొనసాగగలదని కూడా ఆయన స్పష్టం చేశారు.

"అయితే ప్రపంచంలో ఏదీ శాశ్వతం లేదు ఎప్పుడైనా ప్రభుత్వం నిర్ణయాన్ని మార్చటం అవసరమైతే అందుకు అనుగుణంగా నిర్ణయించటం జరుగుతుంది" అని కూడా ఆయన అన్నారు.

సర్దార్ ఇక్బాల్ సింగ్ ప్రశ్నకు సమాధానమిచ్చిన సందర్భంలో ఆయన పై విధంగా ప్రకటించారు.

శ్రీ ఎస్ ఎమ్ బెనర్జీ: తృతీయ ప్రణాళికకు పెద్ద ఎత్తున సాధన సంపత్తి అవసరమైన పరిస్థితి దృష్ట్యా, ప్రభుత్వం తనవిధానాన్ని పునఃపరిశీలించి, చక్కెర పరిశ్రమను జాతీయం చేయ గలదా?

శ్రీ పాటిల్: చక్కెర పరిశ్రమను జాతీయం చేస్తే ప్రణాళికకు సాధన సంపత్తి పెరగగలదని ప్రభుత్వం భావించటం లేదు.

శ్రీ పాణిగ్రాహి: చక్కెర ఫ్యాక్టరీలు ఉత్తరాదిలో ఎక్కువగానూ, దక్షిణాదిలో తక్కువగానూ ఉన్న కారణంగా దక్షిణాదిలో ఇంకా ఎక్కువగా లైసెన్సులు జారీ చేసే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదా?

శ్రీ పాటిల్: అవును. ప్రస్తుతం అలాగే ఇవ్వటం జరుగుతున్నది. ఇక ముందు కూడా అలాగే జరుగుతుంది.

పంచదార ఫ్యాక్టరీ యంత్రాల ఉత్పత్తి పెరుగుదల

న్యూఢిల్లీ, డిసెంబర్ 2

పంచదార ఫ్యాక్టరీలకు అవసరమైన యంత్రాల ఉత్పత్తి దేశంలో పెరిగినట్లు పరిశ్రమల మంత్రి శ్రీ మనూభాయ్ షా నేడు లోక్‌సభలో చెప్పారు. 1961-62 నాటికి భారత దేశంలోని యంత్రాగారాలు సాలీనా 14 పంచదార ఫ్యాక్టరీలకు అవసరమైన యంత్రాలను ఉత్పత్తి చేయగలవని ఆయన వెల్లడించారు. శ్రీ అనిరుద్ధ సిన్హా అడిగిన ప్రశ్నలకు సమాధానంగా సమాధానం చెప్పబడింది.

బెంగాల్‌లో విద్రోహ చర్యలు

ముఖ్యమంత్రి బి.సి. రాయ్ ప్రకటన

కలకత్తా, డిసెంబర్ 2

కలకత్తాలోకాని, కాలింపాంగ్‌లోకాని ఉన్నకొన్ని రాజకీయ పక్షాలు చైనావారితో సంబంధం పెట్టుకున్నాయన్న విషయం వాస్తవమేనా అని శ్రీ నిర్మలభట్టాచారి అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి శ్రీ బి.సి. రాయ్ సమాధానమిస్తూ, ఆ విషయాలు తనకు పూర్తిగా తెలుసునని అన్నారు.

అయితే భద్రతా కారణాల దృష్ట్యా అటువంటి విషయాలను బహిరంగం చెయ్యడం వాంఛనీయంకాదని శ్రీ రాయ్ అన్నారు.

చైనాతో ఉన్న వివాదానికి సైనిక ప్రాధాన్యత కంటె రాజకీయ ప్రాధాన్యత అధికంగా ఉన్నట్లు తాను భావిస్తున్నానని ఆయన అన్నారు. దురాక్రమణ జరిగిందన్న విషయాన్ని భారత ప్రభుత్వం స్పష్టంగా ప్రకటించారనీ, విదేశాంగ విషయాలకు సంబంధించినంత వరకు భారత ప్రభుత్వపు అభిప్రాయాలపై అన్ని రాష్ట్రాలూ ఆధారపడవలసిందేనని ఆయన అన్నారు.

మూడు సహకార సంఘాలు రద్దు

హైద్రాబాద్, డిసెంబర్ 1

గూడూరు (తూర్పు) సహకార పాల సప్లయి సంఘాన్ని, ఉట్నూరు తాలూకా వ్యవసాయ సహకార సంఘం, పార్లపల్లి కోఆపరేటివ్ స్టోర్స్ రిజిస్ట్రేషన్‌ను సహకార శాఖ వారు రద్దు చేసి మూడు సంస్థలకు లిక్విడేటర్లను నియమించారు. మొదట రెండు సొసైటీలు సరిగా పని చేయలేక పోవటము, మూడవ సొసైటీలో పది మంది కూడా సభ్యులు లేక పోవడం వల్ల ఈ మూడు సంఘాల రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయవలసి వచ్చిందట.

బ్యాంక్ ఉద్యోగుల వివాదం

న్యూఢిల్లీ, డిసెంబర్ 2

జీతభత్యాలను పెంచాలన్న బ్యాంక్ ఉద్యోగుల వివాదం విషయంలో మరో త్రైపాక్షిక సమావేశం ఏర్పాటు చేసే అవకాశం లేదని కేంద్ర కార్మిక మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేడు లోక్ సభలో ఒక ప్రశ్నకు సమాధాన మిచ్చిన సందర్భంగా ప్రకటించారు.

ఇండియా-యూరప్ దేశాల మధ్య వాణిజ్యం

శ్రీ సతీష్‌చంద్ర వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 2

ఇండియా పశ్చిమ యూరప్‌లలోని వాణిజ్య వేత్తలకు మధ్య సంబంధాలను కల్పించడానికి ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లను చేస్తున్నదని వాణిజ్యశాఖ ఉప మంత్రి శ్రీ సతీష్ చంద్ర నేడు లోక్‌సభలో చెప్పారు.

పశ్చిమ యూరప్‌లో శ్రీ కె. బి. లాల్ నాయకత్వాన పర్యటించిన వాణిజ్య రాయబార వర్గం నివేదికపై ప్రభుత్వం ఎదురు చూస్తున్నదని కూడా శ్రీ సతీష్‌చంద్ర అన్నారు.

శ్రీ సర్దారీ, రామకృష్ణగుప్త వేసిన ప్రశ్నలకు సమాధానంగా పై విషయాలను ఆయన వెల్లడించారు.

పఠాన్‌కోట ప్రాంతంలో రైలు ప్రమాద కారణం

రైల్వే పోలీసు ఉద్యోగి ప్రకటన

పఠాన్‌కోట, డిసెంబర్ 1

ఇచ్చటికి 7 మైళ్ళ దూరంలో నవంబర్ 25వ తేదీన జరిగిన రైలు ప్రమాదం ప్రమాదకరమైన బాంబు వల్ల సంభవించినట్లు అంబాలాలోని రైల్వేపోలీస్ అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ జనరల్ నేడు తెలియజేసారు.

ఆ ప్రాంతంలోనే పేలకుండా ఉన్న మరియొక బాంబు కూడా కనుగొనబడినట్లు ఆయన అన్నారు. అవసరమైన భద్రతా చర్యలు తీసుకొన బడ్డాయనీ, పఠాన్‌కోట-అమృత్‌సర్ రైలు మార్గంలో గస్తీ చర్యలు ఏర్పాటు చెయ్య బడ్డాయనీ ఆయన అన్నారు.

మరో 7 ప్రాంతీయ ఇంజనీరింగ్ కళాశాలలు

స్థాపించడానికి ప్రభుత్వ కృషి

న్యూఢిల్లీ, డిసెంబర్ 1

దేశంలో మరో 7 ప్రాంతీయ ఇంజనీరింగ్ కళాశాలల స్థాపనకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ శ్రీమాలి నేడు లోక్‌సభలో అన్నారు. ఇటువంటి కళాశాలలు 8 స్థాపించాలని ప్రభుత్వం తలపెట్టిందనీ, వీనిలో ఒకటి అప్పుడే పరంగల్లులో పనిచేస్తున్నదనీ ఆయన అన్నారు.

శ్రీనగర్, మంగుళూర్, నాగపూర్, దుర్గాపూర్, జంషెడ్పూర్‌లలో స్థాపించదలచిన కళాశాలలకు స్థలం సేకరించబడిందనీ, దుర్గాపూర్, జంషెడ్పూర్ కళాశాలలకు ప్లానింగ్ ఆఫీసర్లు నియమించబడ్డారనీ ఆయన వెల్లడించారు. ఈ ప్రాంతీయ కళాశాలలో 250 మంది విద్యార్థులకు ప్రవేశం ఉంటుందనీ, వాటిలో 125 స్థానాలు ఆయా రాష్ట్రాల వారికీ, 75 స్థానాలు ఆ ప్రాంతీయులకు, మిగిలిన 50 స్థానాలూ దేశంలోని ఇతర ప్రాంతాలకూ కేటాయించబడతాయని ఆయన వివరించారు.

ఫ్రాన్స్, పోర్చుగల్ జాతివిచక్షణ విధానాలు

గినీ ప్రతినిధి ఆరోపణ

ఐక్యరాజ్యసమితి, నవంబర్ 30

ఫ్రాన్స్, పోర్చుగల్ దేశాలవలస ప్రాంతాలలో జాతి విచక్షణ పాటించబడుతున్నట్టు గినీ నేడు ఆరోపించినది.

గినీ పూర్వం ఫ్రెంచివలస ప్రాంతం. గినికి కొత్తగా సమితి సభ్యత్వం లభించినది.

గినీ ప్రతినిధి శ్రీ ఇస్మాయిల్ టూరే సమితి ధర్మకర్తృత్వ సంఘం సమావేశంలో పై ఆరోపణ చేసారు.

సహకార సేద్యానికి ప్రాతికూల్యం

జగగామ్, నవంబర్ 26

స్థానిక జనసంఘం యాజమాన్యాన శ్రీ చాగంటి వెంకట్రామయ్యగారి అధ్యక్షతన సహకార సేద్య ప్రతికూల ప్రచార సభ మండలగూడెంలో జరిగింది. సభకుముందు ఊరేగింపు కూడా జరిగింది. శ్రీయుతులు ముదిగొండ రామలింగం, పగడాల లక్ష్మీనారాయణ [illegible] కూడా ప్రసంగించారు.

పత్రికల డిక్లరేషన్లు

లోక్‌సభలో కేస్కర్ వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 2

ప్రింటర్, పబ్లిషర్ పేరు మార్చుకోవలసిన అవసరం వచ్చినంత మాత్రాన నడుస్తున్న వార్తా పత్రికలు దాఖలు చేసే డిక్లరేషన్‌లకు కొత్తవిగా పరిగణించ బడవని లోక్‌సభలో సమాచార మంత్రి శ్రీ కేస్కర్ నేడు తెలిపారు. ఆదృక్పథం కూడా ప్రభుత్వ ఆలోచనలో ఉన్నట్లు పై ప్రకటనను వారు వివరించారు.

ప్రొప్రయిటర్ మారకుండా వున్నంతకాలం స్థలం మార్పు, ప్రింటర్ మార్పు డిక్లరేషన్‌లో ఏమీ పేర్చి వుండనవసరం లేదని అమలులో వున్న పుస్తకాల, పత్రికల రిజిస్ట్రేషన్ చట్టం తెల్పుతూందన్నారు. అంతేగాని పాత పేరును పోలివుండే కొత్త పత్రికలకు యిది అన్వయించదన్నారు. ఈవిషయంలో ఢిల్లీ హిందుస్థాన్ స్టాండర్డు పత్రిక విషయంలో మాత్రం, ప్రొప్రయిటరు మారినా, డిక్లరేషనుకు ప్రత్యేక పరిస్థితులలో అనుమతించడం జరిగిందనీ, ఇది సాంప్రదాయంగా మారదనీ, అందువల్లనే అలహాబాద్ పత్రికకు డిక్లరేషన్ యివ్వడం జరగ లేదనీ శ్రీ కేస్కర్ అన్నారు.

కుట్టు, అల్లిక పనిలో ప్రభుత్వ పరీక్షలు

హైద్రాబాద్, డిసెంబర్ 2

ఆంధ్ర ప్రదేశ్ అంతటికీ కలిపి, సమన్వయింపబడిన సిలబసు ఆధారంగా, వచ్చే నవంబర్, డిసెంబర్ నెలలలో కుట్టు, అల్లిక పనులలో ప్రభుత్వ సాంకేతిక పరీక్షలు జరుగుతాయి. వేర్వేరు సిలబసుల ఆధారంగా లోగడ పరీక్షలలో తప్పిపోయినవారి సౌకర్యార్థం వారికి మాత్రం పాతసిలబసు ఆధారంగా ఇంకా రెండు సంవత్సరాలు మాత్రం యీ పరీక్షలు జరుగుతాయి. ఆ తర్వాత అందరూ సమన్వయింపబడిన సిలబసు ఆధారంగా జరిగే పరీక్షలకు హాజరు కావలసిందే.

ద్వితీయ ప్రణాళికా కాలంలో 100 పారిశ్రామిక క్షేత్రాల స్థాపన

న్యూఢిల్లీ, డిసెంబర్ 2

ద్వితీయ ప్రణాళిక పూర్తి అయ్యేటప్పటికి దేశం మొత్తంమీద 100 పారిశ్రామిక ఎస్టేట్ల నిర్మాణం పూర్తి కాగలదని పరిశ్రమల శాఖా మంత్రి శ్రీ మనూభాయ్ షా నేడు లోక్‌సభలో వెల్లడించారు.

ఇప్పటి వరకు నిర్మించబడిన ఎస్టేట్ల ప్రయోజనాన్ని ప్రజలు పూర్తిగా పొందు తున్నారనీ, ఈ విషయాలను తాను స్వయంగా పర్యటించి తెలుసుకున్నానని కూడా ఆయన అన్నారు.

ఇండియా, జెకోస్లవేకియాల మధ్య సహకారం

ప్రేగ్, నవంబర్ 30

పరస్పర విశ్వాసంతో ఇండియా, జెకోస్లవేకియాలు సహకరించుకొనడం సాధ్యమనే తనకు అభిప్రాయం కలిగిందని జెకోస్లవేకియా విదేశవాణిజ్య మంత్రి ఫ్రాంటిసెక్ నేడు వెల్లడించారు ఈయన భారత దేశ పర్యటన ముగించుకొని నేడు ఇక్కడకు వచ్చారు. ఉభయ దేశాల మధ్య ఢిల్లీలో ఈ మధ్య జరిగిన ఒడంబడిక ఆర్థిక సంబంధాల విస్తరణకు సూచన అని ఆయన అన్నారు భారీఎత్తున ఉభయ దేశాల మధ్య వాణిజ్యం అభివృద్ధికావడానికి ఇది ప్రథమ చర్యవంటదని కూడా ఆయనఅన్నారు

తూముకొండలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం

మేడ్చల్, డిసెంబర్ 2

మేడ్చల్ తాలూకా తూముకొండ గ్రామంలోని ప్రభుత్వ కేంద్ర ప్రాథమిక పాఠశాలలోనివిద్యార్థులకు మధ్యాహ్నంపూట ఉచిత భోజన సౌకర్యం కలిగించ బడినది. గ్రామ పంచాయతీ అధ్యక్షుడు ఏర్పడిన అన్నదాన సంఘం వారు దీనికి అవసరమైన ఏర్పాట్లు చూస్తున్నారు ఈ అన్నదాన సంఘానికి శ్రీ నరసింహారావు అధ్యక్షులు, కృష్ణారెడ్డి గారు ఉపాధ్యక్షులు. శ్రీ మల్లేశం కోశాధికారి. స్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ ఏ. రాఘవరెడ్డి కార్యదర్శిగా పని చేస్తున్నారు.

పెన్సిల్వేనియాలో విమాన ప్రమాదం

పెన్సిల్వేనియా, డిసెంబర్ 1

పెన్సిల్వేనియాలోని మౌంటూరు విల్లి ప్రాంతంలో మంచు తుపానులో చిక్కుకున్న ఒక విమానం ఒక కొండకు గుద్దుకొని కూలిపోయినందు వల్ల 17 మంది మరణించినట్లు తెలుస్తున్నది. ఆ విమానంలో మొత్తం 22 మంది ఉన్నారు. మరోకరు తీవ్రంగా గాయాలు తగిలి ప్రమాద పరిస్థితిలో ఉన్నట్లు కూడా ప్రకటించబడింది.

విదేశాలకు ఆంధ్ర నుంచి ఎగుమతులు

ప్రోత్సహించటానికి ప్రభుత్వ కృషి

హైద్రాబాద్, డిసెంబర్ 2

ఆంధ్ర దేశంలో తయారయ్యే వివిధ రకాల సరకులను విదేశాలకు ఎగుమతి చెయ్యడానికి అవసరమైన చర్యలను గురించి రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తున్నది.

ఈ సందర్భంలో కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ నాకి విలిగ్రామీ ఈ వారం నగరానికి రానున్నారు. ఈ నెల 7వ తేదీన ప్రముఖ వాణిజ్య, పారిశ్రామిక వేత్తల సమావేశం కూడా ఒకటి ఏర్పాటు చేయబడింది.

కనీస వేతనాలకై ఫ్రాన్స్‌లో దేశ వ్యాప్త సమ్మె

పారిస్, డిసెంబర్ 2

కనీస వేతనాలు సాధించేందుకు దేశ వ్యాప్తంగా ఫ్రాన్స్‌లో నేడు పదిలక్షల మంది సివిలియన్ ఉద్యోగులు, ప్రజోపయోగ సంస్థల సిబ్బంది 24 గంటలు సమ్మె చేశారు. ఈ సమ్మె ఫలితంగా ఎక్కడి తపాలు సంచులు అక్కడ నిలిచిపోయినందున, తపాలు బట్వాడాతో పని లేకుండా పోయింది.

పారిస్‌లో రవాణా పనివారలు మాత్రం సమ్మెలో చేరక, కేవలం నిరసన దినంగా పరిగణించారు. అందువల్ల పారిస్ ప్రజలకు రవాణా యిబ్బంది కలగ లేదు. గవర్నమెంట్ కార్యాలయాలు చాలా భాగం మూతపడి ఉన్నాయి.

జలవిద్యుత్తు ప్రణాళికల నిర్మాణం

నిపుణుల సలహా సంఘాల నిర్మాణం

న్యూఢిల్లీ డిసెంబర్ 1

దేశంలో జలవిద్యుత్తు ప్రాజెక్టుల నిర్మాణానికి సంబంధించిన సమస్యలపై తగు సలహాలను ఇచ్చేందుకు నలుగురు ప్రవీణులతోకూడిన సలహా సంఘాన్ని నియమించడానికి ప్రభుత్వం నిర్ణయించిందనీ, యీ సంఘం డిసెంబర్ 1వ తేదీ నుంచి ఏడాదిపాటు అమలులో వుండగలదని దీనిలో శ్రీ తీల్‌చార్ హుస్సేన్, ఎం. వి. నరసిమయ్య గార్లు సభ్యులుగా నియమించ బడ్డారనీ, మరో ఇద్దరిని త్వరలో నియమించగలమనీ, ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖ ఉపమంత్రి శ్రీ జైసుక్‌లాల్ హాథీ నిన్న పార్లమెంటులో శ్రీ ఎ.కె. గోపాలన్, శ్రీమతి పార్వతీకృష్ణన్ గార్లు అడిగిన ప్రశ్నకు ఇచ్చిన లిఖిత పూర్వక సమాధానంలో తెలియ జేశారు. వీరు వివిధ మంత్రిత్వ శాఖలకు, ప్రణాళికా సమితికి కూడా తగు సలహాలు ఇవ్వ గలరని ఆయన తెలియజేశారు.

రాజ్యాంగ సవరణ బిల్లు 2 వ క్లాజు ఓటమి

పరిణామాల గురించి హోంశాఖ వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 1

రాజ్యాంగ సవరణ బిల్లుకు సంబంధించిన క్లాజు ఓడిపోయి నందు వల్ల, శాసన సభల్లో ఆంగ్లో ఇండియన్ల ప్రాతినిధ్యం విషయంలో ఎటువంటి మార్పూ రాదని హోం మంత్రిత్వ శాఖ నేడొక ప్రకటన చేసింది. ఈ బిల్లులోని ప్రధాన లక్ష్యం 3 వ క్లాజులో ఇమిడి ఉన్నదనీ, ఆ క్లాజు వల్ల ఆంగ్లో ఇండియన్లకు, షెడ్యూల్డు తరగతుల వారికి, షెడ్యూల్డు జాతులకు ప్రస్తుతమున్నట్లే కేటాయింపు వర్ధతి మరో పది సంవత్సరాల పాటు కొనసాగు తుందని ఈ ప్రకటనలో వివరించ బడింది.

మంచిర్యాల సహకార మార్కెటింగ్ సొసైటీ ఎన్నికలు

మంచిర్యాల, డిసెంబర్ 1

మంచిర్యాల సహకార మార్కెటింగ్ సొసైటీసర్వసభ్య సమావేశంలో శ్రీ యం. జనార్దన రెడ్డి అధ్యక్షులుగా ఎన్నుకొన బడ్డారు. ఈ సమావేశం రామ నారాయణ్ బాలకిషన్ గారి భవనంలో శ్రీ కాళీరాం అధ్యక్షతను జరిగింది. శ్రీ కె. వి. రమణయ్య కార్యదర్శిగానూ, శ్రీ బజ్‌లాల్ కోశాధికారిగానూ, శ్రీయుతులు కాళీరాం, వి. వెంకట్రావులు సభ్యులుగా ను ఎన్నుకొన బడ్డారు. ఈ సొసైటీని రిజిస్టర్ చేయించాలనీ, వాటాధనాన్ని చేర్పించాలనీ కూడా తీర్మానించ బడింది.

పన్నుల ఎగవేతకు కారణాలు

త్యాగి సంఘం వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 1

చట్టాలలో ఉన్న లోటుపాట్లేకాక, చట్టంలోని శిక్షా నిబంధనలను అధికారులు అమలు చేయక పోవడం కూడా పన్నుల ఎగవేతకు కారణ మౌతున్నదని ప్రత్యక్ష పన్నుల వ్యవస్థను గురించి ప్రభుత్వం నియమించిన విచారణ సంఘం వెల్లడించింది.

నిజాయితీ పరులను ప్రోత్సహించేదిగానూ, అవినీతి పరులను శిక్షించేదిగానూ పన్నుల వ్యవస్థ ఉండాలని ఈ సంస్థ సూచించింది. పన్నులను ఎగవేసే వారిని పసిగట్టి, అరెస్టు చేసి, శిక్షించ డానికి ప్రత్యేకమైన వ్యవస్థ ఉండాలనీ, 5 వేల రూపాయల కు మించే జరిమానాలు విధింపబడిన వారి పేర్లను గెజిట్‌లో ప్రకటించాలనీ ఈ సంఘం సూచించింది.

మగ్గానికి 300 రూపాయల వంతున రుణం

నల్లగొండ జిల్లా చేనేత సహకార సంఘాల ప్రతినిధుల విజ్ఞప్తి

నల్గొండ, డిసెంబర్ 1

నల్గొండ జిల్లాలోని చేనేత సహకార సంఘాల ప్రతినిధుల సమావేశం గత బుధవారం నాడు జరిగినది. చండూరు చేనేత సహకార సంఘం కార్యదర్శి శ్రీ యేశాల వెంకటేశం యీ సమావేశానికి అధ్యక్షత వహించారు. జిల్లా చేనేత కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన యీ సమావేశానికి జిల్లా సహకారశాఖ అధికారులుగూడా పరిశీలకులుగా విచ్చేశారు.

మగ్గానికి మూడు వందల రూపాయల చొప్పున పది సంవత్సరాలలో తీర్చు కొనేందుకు వీలుగా చేనేత పారిశ్రామికులకు అప్పు యిప్పించాలనీ, ఆయా మగ్గాలపై తయారయ్యే బట్టలో 20 శాతం ఉత్పత్తి ప్రభుత్వం ఖరీదు చేయాలనీ, రిజర్వుబ్యాంక్ ద్వారా లోగడ లభించిన అప్పుకు యింకా సంవత్సరం వాయిదా కావాలనీ, ప్రాథమిక సంఘాలకు వాటా ధనం కింద ప్రభుత్వం యిస్తున్న అప్పును గ్రాంటుగా మార్చాలనీ కోరుతూ తీర్మానించారు.

ప్రస్తుతం అమలులో ఉన్న రిబేటు వర్ధతిని తొలగించి, దానిస్థానే ఆఫీసు నిర్వహణ, సిబ్బంది జీత భత్యాలను ప్రభుత్వం భరించే విధంగా సహాయక నిధి రూపొందించాలనీ, ప్రాథమిక సంఘాల వద్ద నిల్వవున్న బట్టలను ప్రభుత్వం కొని, చేనేత పనివారి నిరుద్యోగ నివారణకు తోడ్పడాలని కూడా సమావేశంలో కోరారు.

చేనేత పరిశ్రమకు శాశ్వత రక్షణగా ధోవతులు, చీరెలు చేనేత రంగానికి కేటాయించాలనీ, నూలు, రంగులు, ఇతర ముడి సరుకులు సంఘం ద్వారాగాని, లేక ప్రభుత్వమే సరాసరిగాని సరసమైన ధరలకు సంఘరా చేయించాలనీ తీర్మానించారు.

సబ్సిడీ బకాయిలన్నీ పది హేను రోజులలోగా చెల్లింపు జరగాలనీ, గత ఏడు సంవత్సరాలుగా అనేక ప్రాథమిక సంఘాల లెక్కలు ఆడిటుగాకుండా వున్నాయనీ, ఆ బకాయి ఆడిటు లన్నీ రెండు నెలలలో పూర్తి చేయించాలనీ, ఇదేగాక అన్ని సంఘాల ఆడిటు 1959 జూన్ నెలలో అంతమయ్యే కాలానికు యీ నెలలో నెల వరమితిలో పూర్తి చేయించాలని కోరుతూ తీర్మానించారు.

స్పెయిన్‌లో కమ్యూనిస్టు నాయకునికి శిక్ష

మాడ్రిడ్, డిసెంబర్ 1

ఫ్రాంకో పాలనకు వ్యతిరేకంగా కార్యకలాపాలు సాగించాడన్న నేరానికి క్లాండెస్టైన్ కమ్యూనిస్టు నాయకుడు అబెల్‌ర్డో జిమ్నెజ్‌లారాకు సైనిక న్యాయ స్థానం మూడు సంవత్సరాల శిక్ష విధించినట్టు రాజకీయ వర్గాల వల్ల తెలుస్తున్నది.

వాలెన్సియా ప్రాంతంలో న్యాయవిరుద్

రైల్వేలలో నేర పరిశోధన

పోలీసు కుక్కల వినియోగం

న్యూఢిల్లీ, డిసెంబర్ 1

రైల్వేలలో నేరపరిశోధనకుపశ్చిమ, మధ్య, దక్షిణపూర్వ పూర్వరైల్వేలలో కుక్కల దళాలను ఏర్పాటు చేస్తున్నామని, దక్షిణ రైల్వేలో ఇదివరకే ఒక దళం పనిచేస్తున్నదనీ అయితే ఈ దళాలపై పెడుతున్న ఖర్చుకు తగినంత సత్ఫలితం కనబడుతోందా అంటే జవాబు చెప్పడం కష్టమనీ, ఆలాగే వీటిని కాపలా పెట్టినట్లయితే ఎంత నష్టం వచ్చేదో చెప్పడం కూడా సాధ్యం కాదనీ రైల్వేల ఉపమంత్రి శ్రీ షా నవాజ్ ఖాన్ నిన్న లోక్ సభలో శ్రీమతి విద్యావతీ చౌదరి అడిగిన ఒక ప్రశ్నకు ఇచ్చిన జవాబులో తెలియజేశారు. దక్షిణరైల్వేలో ఆరుమాసాల స్వల్ప వ్యవధిలో యీ కుక్కదళం 4,500 రూపాయలు విలువ చేసే దొంగిలించుకు పోయిన 16 కేసులలో దొంగలను పట్టుకోడానికి విశేషంగా తోడ్పడ్డాయని కూడా ఆయన తెలియజేశారు.

పండిత డి.గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం (ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు. 17

రాష్ట్రంలో గృహ నిర్మాణ పథకాలు

తృతీయ ప్రణాళికలో హెచ్చు కేటాయింపులు జరిగే సూచన

హైద్రాబాద్, డిసెంబర్ 2

మూడవ పంచవర్ష ప్రణాళికా కాలంలో సహకార గృహ నిర్మాణ సంఘాల ద్వారా, ఆంధ్ర ప్రాంతంలో 6800 గృహాలు, తెలంగాణాలో 3450 గృహాలు నిర్మించాలని సంకల్పించారు.

సహకార శాఖకు సంబంధించినంత మట్టుకు నూతన గృహ నిర్మాణానికి దీర్ఘకాల రుణాలు ఇచ్చే పథకం ఒక్కటే ఖరులోగా ఆంధ్రలో 1319 గృహాలు, తెలంగాణాలో 340 గృహాలు నిర్మించబడ్డాయి, మిగిలిన మొత్తం అంతా రెండవ ప్రణాళికా కాలంలోనే ఖర్చు కానలసి ఉన్నదనీ అధికారులు అంటున్నారు.

మొదటి పంచవర్ష ప్రణాళికలో ఆంధ్ర ప్రాంతంలో 108.54 లక్షలు మంజూరు చేసారు. పై మొత్తంతో 1756 గృహాలను నిర్మించారు.

రెండవ ప్రణాళికా కాలంలో మొదట తెలంగాణా ప్రాంతానికి 30.95 లక్షలు, ఆంధ్ర ప్రాంతానికి 103.85 లక్షలు కేటాయించారు.

రాష్ట్రంలో, ముఖ్యంగా రాజధానిలో సహకార సంఘాల అవసరాలు దృష్ట్యా పై మొత్తాలను పెంచటం ఎంతైనా ఉంది. రెండవ ప్రణాళికలో తెలంగాణాకు కేటాయించిన మొత్తాన్ని 30.95 లక్షల నుంచి 115.54 లక్షలకు పెంచారు గనక ఆ మేరకు ఆంధ్రలోగాని పై మొత్తాలలో ఆంధ్రలో 77.26 లక్షలు, తెలంగాణాలో 38.59 లక్షలు ఖర్చయినవి. గత మార్చి నాటికి ఆంధ్రలో 1319 గృహాలు, తెలంగాణాలో 340 గృహాలు నిర్మించబడ్డాయి, మిగిలిన మొత్తం అంతా రెండవ ప్రణాళికా కాలంలోనే ఖర్చు కానలసి ఉన్నదని అధికారులు అంటున్నారు.

పెన్సిలిన్ ప్రామాణ్య పరీక్షలు

మార్పులు చేయలేదని శ్రీ కర్మార్కర్ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 2

ముందుల తయారీ నిబంధనలకు విరుద్ధంగా పింప్రిలో తయారుచేసే పెన్సిలిన్ ప్రామాణ్యాన్ని గురించిన పరిజ్ఞానంలో మార్పులు చేసినట్లయితే నవంబరు 30 న ఆరోగ్య శాఖా మంత్రి శ్రీ కర్మార్కర్ నేడు రాజ్యసభలో ప్రకటించారు.

కీర్తిశేషులు మిస్ ప్రిబా ఇచ్చిన సలహాల్లో జట్టులోనివే ఇతర స్థానాలకు కూడా పరీక్షకు సంపర్కాలాయి. ఈ విషయంలో అభిప్రాయాలు కల్గినందున తాను స్వయంగా విచారించానని శ్రీ కర్మార్కర్ అన్నారు. పింప్రి కర్మాగారం పాలక వర్గంలో మార్పులు సౌకర్యం దృష్ట్యా మాత్రమే చేయబడ్డాయనీ, దాని వల్ల సరుకు ప్రామాణ్యానికి భంగం కలుగదనీ ఆయన అన్నారు.

శిఖరాగ్ర సమావేశం

ఐసెనోవర్ సూచన

లండన్, డిసెంబర్ 2

పశ్చిమ యూరోపు ఫార్మోసా అధ్యక్షుడు చియాంగ్ కై షేక్ ఆధ్వర్యంలో ఆ ప్రదేశాలకు సంబంధించిన విశేషాలు సమావేశంలో మాట్లాడుతూ ప్రధానమంత్రుల శిఖరాగ్ర సమావేశం జరగడానికి ఫ్రాన్సియలో రెండవ పాంతం చాలా అనువుగా ఉంటుందని అన్నారు. ఈ చర్చలు జరగడానికి పారిస్ చాలా అర్హమైన ప్రదేశమని కూడా ఆయన అన్నారు.

రాజధాని నాలుగు

కంటోన్మెంటు డెయిరీ సర్వీస్ కోఆపరేటివ్ సొసైటీకి గత అదివారం నాడు శ్రీ జి. శాయన్న అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. శ్రీ పి.ఎస్. దేవ్ ఉపాధ్యక్షులు, శ్రీ పి. జగన్నాథం కార్యదర్శిగాను ఎన్నికయ్యారు.

* * *

విడుదలైన నేరస్థుల సహాయ సంఘానికి సింగరేణి కాలరీస్ వారు ఐదు వందల రూపాయలు విరాళం యిచ్చారు.

* * *

జంట నగరాలలోని పాల సప్లయి సహకార సంఘాలన్నింటి ప్రతినిధులతో హైద్రాబాద్ కోఆపరేటివ్ మిల్క్ సప్లయి యూనియన్ అనే పేరుతో ఒక కేంద్ర పాల సప్లయి సహకార సంఘం ఏర్పడింది. ఈ నూతన సంఘానికి శ్రీ ఇబ్రహీం బేగ్ అధ్యక్షులు, అన్వర్ అలీ ఖాన్ ఉపాధ్యక్షులు, సయ్యద్ నూరీషా విట్టీ కార్యదర్శిగ ఎన్నికయ్యారు.

* * *

సికింద్రాబాద్ మేయర్ శ్రీ శిర్నం సత్యనారాయణ గుప్త అధ్యక్షులుగా కృష్ణకవితారజతోత్సవసంఘం ఏర్పడింది. కృష్ణ కవితా రజతోత్సవాలు డిసెంబర్ మూడవ వారంలో జరుగుతాయి.

* * *

పుల్లీ బావులీ ప్రాంతంలోని ఒక గడియారాల షాపులోనించి వెయ్యిరూపాయల విలువగల గడియారాలు దొంగలించిన నేరంలో, నబీ అనే బొంబాయి యువకుని హైద్రాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. నబీ చెప్పిన గుర్తుల ఆధారంగా అతను దొంగలించిన గడియారాలను కొన్నింటిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

* * *

నారాయణగూడా గర్ల్స్ హైస్కూల్ పదకొండవ తరగతి విద్యార్థినులు 130 మంది ప్రాంతీయ పరిశోధనాగారం, పట్టుచెరువు సమాజ వికాస సంస్థలకు విజ్ఞాన విహారయాత్ర వెళ్ళి వచ్చారు.

తెలంగాణా రాజకీయ బాధితుల సమావేశం

హైద్రాబాద్, డిసెంబర్ 3

తెలంగాణా రాజకీయ బాధితుల సంఘ సమావేశం ఈ నెల 6వ తేదీ సాయంత్రం 6-30 గంటలకు గాంధీ భవనంలో జరుగుతుంది.

వర్తకవార్త

కొత్తూరు సీతయ్య గుప్త

ఉస్మాన్ గంజ్, హైద్రాబాద్ ఆం.ప్ర.
ఫోన్: నెం. 4255
గురువారం, 3-12-59

సన్న బియ్యము	72-8-0	88-0-0
దొడ్డు బియ్యము	55-0-0	56-8-0
అక్కుల్లు బి॥	57-0-0	59-12-0
,, పాతవి బి॥	73-0-0	—
19 నెం. బియ్యము	56-0-0	60-0-0
24 నెం॥ బియ్యము	78-0-0	81-0-0
యస్. కె.కె. ,,	76-0-0	78-0-0
కుసుమ బియ్యము	71-0-0	72-0-0
తెల్ల జొన్నలు	51-8-0	52-0-0
చట్టి ,,	39-0-0	42-0-0
పచ్చ ,,	39-0-0	40-0-0
పసుపు	112-0-0	130-0-0
కందులు	54-10-0	—
ఎర్ర కందులు చి॥	40-0-0	43-8-0
పెసలు	48-4-0	---
మినుములు	49-8-0	51-11-0
శనగలు	42-8-0	---
ఉలవలు తె॥	28-12-0	34-0-0
బెల్లము	62-0-0	78-0-0
మిర్చి	180-0-0	240-0-0
చింతపండు	150-0-0	205-0-0
ఉల్లిగడ్డ	20-0-0	26-12-0
గోధుమలు	84-0-0	95-0-0
మక్క గోధుమలు	81-0-0	82-0-0
కుసుమలు	55-0-0	52-0-0
నువ్వులు	95-0-0	110-0-0
ఇలాతిపలుకు చి॥	62-0-0	62-8-0
ఇలాతిపలుకు పె॥	80-0-0	85-0-0
ఆముదాలు	65-0-0	66-0-0
పత్తిగింజలు	40-0-0	40-8-0
నూనె	16-12-0	---
కందిపప్పు పె॥	84-0-0	85-0-0
కందిపప్పు చి॥	65-0-0	82-0-0
మినప పప్పు	70-0-0	72-0-0
పెసర పప్పు	70-0-0	72-0-0
శనగ పప్పు	49-8-0	50-0-0
సిరిశనగ పప్పు	78-0-0	80-0-0
లంక పప్పు	50-0-0	52-0-0
ధనియాలు	128-12-0	157-8-0
ఇలాతికాయ	57-0-0	66-4-0

దెబ్బడ భూమయ్య నారాయణ

వెండి, బంగారం నగల వర్తకులు
సిద్ధిఅంబర్ బజార్, హైద్రాబాద్—ద

తెజాపు బంగారం	124-00
కిసాన్ మార్క్ బిళ్లలు	124-25
వెండి తు॥ 100 కి	207-00
వెండి తు॥ 1 కి	2-09
నవరసు	81-00

చైనా దురాక్రమణ ఆసియాకే ముప్పు

నేపాల్ బౌద్ధ సంఘం నాయకుని ప్రకటన

ఖాట్మండూ, డిసెంబర్ 2

భారతదేశం సరిహద్దులలో చైనా జరిపిన దురాక్రమణలు ఒక్క భారతదేశానికే కాక యావత్తు ఆసియా దేశాలకూ ముప్పు కలుగగలదని నేపాలు బౌద్ధ సంఘం ప్రధాన కార్యదర్శి ఆశారామ్ శాక్య నేడిక్కడ తన అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

పెకింగ్ నుంచి తిరిగివచ్చిన తరువాత ఆయన స్థానిక పత్రికలలో వ్రాసిన వ్యాసంలో ఈ అభిప్రాయాన్ని వెల్లడించారు. చైనా ప్రభుత్వ ఆతిథ్యంగా శ్రీ శాక్య ఆదేశంలో చాలా రోజుల పాటు పర్యటన జరిపారు.

గోవధ నిషేధానికి శాసనం

గవర్నర్‌కు విజ్ఞప్తి

హైద్రాబాద్, డిసెంబర్ 3

వచ్చే శాసన సభ సమావేశంలో గోవధను నిషేధించే శాసనం చేయవలసిందిగా ప్రభుత్వానికి సలహా ఇవ్వాలని గోరక్షా సమితి పక్షాన ఒక ప్రతినిధి వర్గం రాష్ట్ర గవర్నర్ శ్రీ భీమ్‌సేన్ సచార్‌ను కలుసుకుని విజ్ఞప్తి చేసినది.

ప్రతినిధి వర్గంలో శ్రీయుతులు ఎస్.వి. కొండపి, లక్ష్మీనారాయణ మిశ్రా, బ్రజగోపాలదాస్ ముందాడా, శంకర్‌లాల్ సంఘి ఉన్నారు.

మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, బీహార్ రాష్ట్రాలలో జరిగినట్టుగా నేమన రాష్ట్రంలో కూడా గోవధ నిషేధానికి శాసనం చేయాలని ప్రతినిధి వర్గం గవర్నర్‌కు విజ్ఞప్తి చేసినది.

విదేశ యాత్రికుల పట్ల మర్యాద

ప్రధాన మంత్రి సందేశం

న్యూఢిల్లీ, డిసెంబర్ 1

భారతదేశానికివచ్చే వినోద యాత్రికులను మర్యాదతో ఆదరించాలని ప్రధాన మంత్రి ఒక సందేశంలో విజ్ఞప్తి చేశారు.

"సాలీనా, వినోదయాత్రికులే గాక, వ్యాపారులూ, సంగీతులూ, మతసభలకుహాజరయ్యేప్రతినిధులూ మొత్తంలక్ష మందికి పైగా విదేశీయులు భారతదేశానికి వస్తున్నారు. వినోద యాత్రల వల్ల మనకు విదేశ మారక ద్రవ్యం లభిస్తోందనే కారణం కంటే, అలాంటి వినోద యాత్రల వల్ల పరస్పరం సామరస్య, సామరస్య భావాలు పెంపొందుతాయి కాబట్టే, వారిని స్నేహపూర్వకంగా ఆహ్వానించాం. పరస్పర సామరస్యం కంటే యిప్పుడు ప్రపంచానికి కావలసింది మరొకటి లేదు." అన్నారు శ్రీ నెహ్రూ ఈ సందేశంలో.

వినోద యాత్రికులకు మర్యాద చూపడంలో తగు శ్రద్ధ వహించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల ఉద్యోగులను ఉద్బోధిస్తూ, వారిని అతిథులుగానూ, మిత్రులుగానూ భావించి ఆదరించాలనీ, మధురస్మృతులతో వారు మన దేశం నుంచి స్వదేశానికి తిరిగి వెళ్ళేటట్లు చూడాలనీ కూడా ప్రధాన మంత్రి తన సందేశంలో పేర్కొన్నారు.

నర్మాల బ్లాకు ఉపాధ్యాయ సంఘం

సిరిసిల్ల, డిసెంబర్ 1

నర్మాల బ్లాకు ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం కార్యవర్గ ఎన్నికలకుగాను ఎన్నిక సమావేశం గత ఆదివారం ఎల్లారెడ్డిపేటలో శ్రీ బి.అయ్యతరాజు అధ్యక్షతన జరిగినది.

ఈ సమావేశంలో సమితి ఉపాధ్యాయ సంఘానికి శ్రీయుతులు జి వెంకట నర్సయ్య అధ్యక్షులు, టి. జగ్గయ్య ఉపాధ్యక్షులు, యస్. జల్పత్ రావు, బి. చంద్రమౌళి గారలు కార్యదర్శులు, శ్రీ సి. హెచ్. శంకరయ్య కోశాధికారిగను, ఇంకా పది మంది కార్యనిర్వాహకులుగను ఎన్నికయ్యారు.

సభలో కరీంనగర్ జిల్లా ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యక్షులు శ్రీ తిరుపతి రెడ్డి ఉపాధ్యాయుల బాధ్యతలు, హక్కులు గురించి ప్రసంగించారు.

సమితి సమావేశాలు మరోవారం పొడిగింపు

న్యూయార్క్, డిసెంబర్ 2

ప్రస్తుతం జరుగుతున్న ఇర్యరాజ్య సమితి సమావేశాలను మరో వారం పాటు—డిసెంబర్ 12 వరకు పొడిగించాలని సారథ్య సంఘం తీర్మానించింది. టిబెట్, హంగరీవంటి అనవసర సమస్యలను తెచ్చిపెట్టకపోతే ఈ పొడిగింపు అవసరమయ్యేది కాదని కమ్యూనిస్టు దేశాల సభ్యులు విమర్శించారు.

అల్లాబాద్ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుని రాజీనామా

అల్లాబాద్, డిసెంబర్ 2

అల్లాబాద్ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు శ్రీ శ్రీరంజన్ రాజీనామా చేసినందువల్ల ఈ నెల 19 వ తేదీన జరుగవలసిన స్నాతక సభ వాయిదాపడినట్లు రిజిస్ట్రారు నేడొక ప్రకటన చేశారు.

బద్రీవిశాల్ అనే విద్యార్థికి విశ్వవిద్యాలయంలో స్థానం ఇచ్చే విషయంలో విద్యార్థులు తెచ్చిన ఒత్తిడికి అసమ్మతిగా ఆయన రాజీనామాచేసినట్లు తెలుస్తున్నది. విద్యార్థులలో క్రమశిక్షణలోపించిందనీ. ఈ విషయంపట్ల విశ్వవిద్యాలయం అధ్యాపక బృందం కూడా గాలా ఆందోళన చెందుతున్నట్లును తెలుస్తున్నది.

విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులకు విదేశీ ద్రవ్యమారకం

న్యూఢిల్లీ, డిసెంబర్ 1

రాష్ట్రాలలోను, యూనియన్ ప్రాంతంలోనిర్మాణంచబడుతున్న విద్యుచ్ఛక్తిప్రాజెక్టులకోసం 1959 ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు 2294.94 లక్షల రూపాయల విలువకు విదేశీద్రవ్యమారకసౌకర్యంకావలసివచ్చిందనీ 1959 అక్టోబర్ నుంచి 1960 మార్చి వరకూ 2791.78 లక్షల వరకూ కావలసివస్తుందనీ ఇరిగేషన్, విద్యుచ్ఛక్తిశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ జైసుఖ్ లాల్ హాథీ నిన్న లోక్‌సభలో శ్రీ విద్యాచరణ్ శుక్లా అడిగిన ఒక ప్రశ్నకు ఇచ్చిన లిఖితపూర్వకసమాధానంలో తెలియజేశారు. తమ తమ ప్రాంతాలలో జరిగే ప్రాజెక్టుల విదేశీ ద్రవ్యం ఎంతెంత కావాలో రాష్ట్రప్రభుత్వాలు తెలియపర్చగలవనీ ఆయా ప్రాజెక్టుల ప్రాధాన్యాన్నిబట్టి ఆయా అభ్యర్థనలను పరిశీలించడ జరుగుతుందనీచెప్పి రాష్ట్రాలవారీగా వివరాలను శ్రీ హాథీ సభవారికి అందచేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 59 ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకూ 592 లక్షలూ కావలసివచ్చిందనీ అక్టోబర్ 59 నుంచి మార్చి 60 వరకూ 712.91 లక్షల వరకూ కావలసి వస్తుందనీ కూడా ఆయన తెలియపరిచారు. 1959-60 వ సంవత్సరంలో ఇంతవరకూ 1527 లక్షల రూపాయల విలువ గలవిదేశీ ద్రవ్య మారకాన్నియీప్రాజెక్టుల నిర్మాణ నిమిత్తం వివిధ రాష్ట్రాలకు విడుదల చేశామని కూడా ఆయన తెలియ చేశారు.

పాకిస్తాన్‌లో బహిరంగ సభలపై నిషేధం సడలింపు

కరాచీ, డిసెంబర్ 1

పాకిస్తాన్‌లో సైనిక పాలన వచ్చిన రోజులలో బహిరంగ సభలను నిషేధిస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వు కొంత వరకు ప్రభుత్వం సడలించింది. అయితే ఈ సడలింపు రానున్న ఎన్నికల సందర్భంలో జరగబోయే సభలకు మాత్రమే వర్తిస్తుంది. అయితే ఈ సభలను రాజకీయ ప్రచారాలకు వినియోగించుకొనరాదనీ, పోటీ చేసే అభ్యర్థి కాని. అతని తరపువారు కాని ఆ నియోజక వర్గంలో మాత్రమే ఎన్నికల సందర్భంలో సమావేశం జరుపుకుందుకు అనుమతివ బడుతుంది.

టూర్పు పాకిస్తాన్ నుంచి పలస

న్యూఢిల్లీ, డిసెంబర్ 2

టూర్పు పాకిస్తాన్ నుంచి భారతదేశానికి వలస వచ్చే వారి సంఖ్య కొద్దిగా పెరిగిందని శ్రీ యస్. సి. సమంతా అడిగిన ప్రశ్నకు సమాధానంగా విదేశాంగ శాఖ పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ జె. యస్. వాజపేయి నేడు లోక్ సభలో వెల్లడించారు.

కృత్రిమ సిల్కు దిగుమతి పరిమితులు

న్యూఢిల్లీ, డిసెంబర్ 2

కృత్రిమ సిల్కు దారాన్ని దిగుమతి చేసుకోవడాన్ని అనుమతించే పరిమితులు నియోగ దారులకే సరాసరి మంజూరు చేసే విషయంలో ప్రభుత్వం తన విధానాన్ని త్వరలో ప్రకటించ గలదని వాణిజ్య మంత్రి శ్రీ నిత్యానంద కనుంగో నేడు లోక్ సభలో వెల్లడించారు.

మంత్రి రంగారెడ్డి పర్యటన వాయిదా

హైద్రాబాద్, డిసెంబర్ 3

డిసెంబర్ 7 వ తేదీ నుంచి 9 వ తేదీవరకు నిజామాబాద్‌లో పర్యటించవలసిన మంత్రి శ్రీ రంగారెడ్డి కార్యక్రమాన్ని వాయిదా వేసుకున్నారు.

పసిపిల్లల లివర్, స్ప్లీన్ వ్యాధులకు
జమ్మీవారి "లివర్ క్యూర్"
ప్రతి నెల కార్యక్రమం
మా ఖాతాదార్ల సౌకర్యార్థం మా డాక్టరు ఈ క్రింది స్థలములలో ప్రతి నెల సక్రమంగా నిర్ణీతమైన తారీఖులలోను, సమయాలలోను సలహా లిచ్చుటకు సిద్ధంగా ఉంటారు:

స్థలం	తేదీ	సమయం నుంచి-వరకు	అడ్రసు
భరత్‌పూర్	4	ఉ. 9-11	యునైటెడ్ మెడికల్ స్టోర్స్, కెమిస్ట్స్
		మ. 3-5	డ్రగ్గిస్ట్స్ ఎన్.టి.ఇ.155 రైల్వేమార్కెట్
వెల్లూరు	6	ఉ. 9-11	అజంతా హోటల్, ట్రంక్ రోడ్
సికిందరాబాద్	8	ఉ. 9-12	తాజ్‌మహల్ హోటల్, సరోజినీదేవీరోడ్
హైదరాబాద్	9	ఉ. 9-12	న్యూ తాజ్‌మహల్ హోటల్ (లాడ్జింగ్ సెక్షన్). పాత ఇండియా కాఫీహౌస్, రెసిడెన్సీ రోడ్
తెనాలి	12	ఉ. 9-11	కన్యకా పరమేశ్వరీ సత్రం
గుంటూరు	14	ఉ. 9-11	మెడికల్ స్టోర్స్ కొత్తపేట
ఉమ్ మెడ్‌పూర్	15	ఉ. 9-11	సిటీ కెమిస్ట్స్.
		4-6	సాక్సి
మచిలీపట్నం	16	ఉ. 9-11	ఆనందఫార్మసీ, మెయిన్ రోడ్
రాజమండ్రి	19	ఉ. 9-11	ఈశ్వరదాస్ అండ్ కో, జండు కంపెనీ ఏజంట్లు 8/101. ఇన్నీస్ పేట
భీమవరం	20	ఉ. 9-11	ప్రసాద్ సన్స్ అండ్ కో. కెమిస్ట్స్

జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్స్
బ్రాంచ్‌లు: 17/283, హిందీ వీధి, గాంధీనగర్. బకింగ్ హామ్‌పేట పి. డి. విజయవాడ-. * ఓరుగంటి వారి వీధి. విజయనగరం. * 132/1. మహాత్మాగాంధీరోడ్, కలకత్తా.

17 వ సంయుక్త వారం!
శ్రీ వెంకట రమణా ఫిల్మ్స్ వారి
బాల నాగమ్మ
అంజలి, ఎస్. టి. రామారావు, రాజసులోచన, రంగారావు, రేలంగి
రీగల్ హైదరాబాద్ | రమేష్ నిజామాబాద్ | శ్రీకృష్ణా సూర్యాపేట
[Nima] — శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ రిలీజ్ —

8 వ సంయుక్త వారం!
సాహితీ ఆర్ట్ వారి
బండ రాముడు
సెలెక్ట్ లోలారం | ప్రభాత్ నిజామాబాద్
తర్వాత చిత్రం
రీగల్ ఖైరతాబాద్ | రాహత్ హైదరాబాద్ | భారత్ మహబూబ్‌నగర్
(Nima) — పూర్ణా రిలీజ్ —

12వ సంయుక్త వారం!
ఈగల్ ఫిల్మ్స్ వారి
ఉజాలా
మాలాసిన్హా, షమ్మీకపూర్, రాజ్‌కుమార్, కుమ్‌కుమ్, ధూమాల్, లీలా చిట్నీస్.
సంగీతం: శంకర్ జైకిషన్
రాయల్ హైద్రాబాద్ | అలంకార్ సికింద్రాబాద్ | లక్ష్మీ వరంగల్
ఆటల సమయాలు: 3-30, 6-30, 9-30.
(Trupix) - మహేశ్వరి పిక్చర్స్ విడుదల -

సాహసోపేతమైన ఫీట్లను ప్రదర్శించి దేశమంతటా అనేక మంది పెద్దలను ఆనంద పరచిన బెబి నిర్మల ఇప్పుడు మీ నగరంలో ఉన్నది.
ఆమె ప్రదర్శనను ఇందులో చూడండి
జెమినీ సర్కస్
(ప్రాచ్య దేశాలలో ఖ్యాతి గాంచినది)
గోషా మహల్ స్టేడియం, హైదరాబాద్
(ఫోన్: 5723)
ప్రతి రోజు 2 ఆటలు: 6-30, 9-30.

శని, ఆదివారాలలో మ॥ 3-30 గంటలకు మ్యాటినీ.
ఎత్తున ఉండే తీగెమీద సైకిలు ఫీటు, రన్నన్ స్ప్రింగు వల ఫీటు, రివాల్వింగ్ నిచ్చెన, జీపునుంచి దుమకడము, (ప్రపంచ రికార్డు పొంది నతనిదే) కామిక్ కారు, కళాకారులచేత, మృగాలచేత వందన విన్యాసం, ఇంకా ఎన్నో ఎన్నో మీకు వినోదాన్ని కలిగిస్తాయి.
ఉన్నత తరగతులకు ఎడ్వాన్సు బుకింగు సర్కస్ ఆవరణలో పగలు 10-12, 4-6 గంటల మధ్య గలదు.
స్త్రీలకు గ్యాలరీ మాత్రం పర్దా ఏర్పాట్లు గలవు.

విజయవంతమైన 11 వ వారం!
ఫిల్మ్‌లాండ్ వారి
దిల్ దేకే దేఖో
ప్యాలెస్ హైద్రాబాద్
ఆటల సమయాలు: 3-15, 6-30, 9-15
(Trupix) - చిత్రకళా పిక్చర్స్ రిలీజ్ -

మాజీ సైనికులు, వారి కుటుంబాల సంక్షేమార్థం
పతాక దినం నాడు
(డిసెంబరు 7)
ఇతోధికంగా విరాళాలు ఇవ్వండి

4 వ దిగ్విజయ వారం!
పద్మినీ పిక్చర్స్ వారి
సెబాష్ పిల్లా!
శివాజీగణేశన్, చంద్రబాబు, రంగారావు, వి. ఆర్. పంతులు, కుసుమకుమారి, వి. సరోజాదేవి
రాహత్ మహల్ ముషీరాబాద్
ఆటల సమయాలు: 3-30, 6-00, 9-30
[Trupix] — విజయ రిలీజ్ —

తేదీకై నిరీక్షించండి!
తర్వాత చిత్రం
చిత్రా టాకీస్ - హైదరాబాద్
భారత్ పిక్చర్స్ వారి
మనోరమ
కృష్ణకుమారి, బాలయ్య, కనకారెడ్డి, సూర్యకాంతం, అదోనిబ్రదర్స్
10 వ సంయుక్త వారం!
నోబుల్ టాకీస్ - గుల్లపల్లి
ఆంధ్ర భారత్ - మహబూబ్‌నగర్

6 వ దిగ్విజయ సంయుక్త వారం!
సాహితీ
భాగ్యదేవత
సావిత్రి, రాజసులోచన, సూర్యకాంతం, అక్కినేని, రేలంగి, జాలయ్య
దర్శకుడు తాత చాణక్య | సంగీతం వేదా | స్టుడియో శ్రీ సారథి (హైదరాబాద్)
దీపక్ హైదరాబాద్ | ప్యారడైజ్ సికింద్రాబాద్
ఆటల సమయాలు: 2-30, 6-00, 9-30
(Trupix) శ్రీనివాస పిక్చర్ ప్యాలెస్ వరంగల్ — నవయుగ రిలీజ్ —

చైనా దురాక్రమణపై పదంతులు

సరిహద్దు ప్రజలకు ఆస్సాం కాంగ్రెస్ విజ్ఞప్తి

షిలాంగ్, డిసెంబర్ 1

సరిహద్దులలో చైనా దురాక్రమణకు సంబంధించి ప్రచారమౌతున్న వదంతుల వల్ల భయ భ్రాంతులు కావద్దని, ధైర్యంతో ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొనడానికి సంసిద్ధులు కావలసినదని సరిహద్దు ప్రజలకు అస్సాం ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం నేడొక విజ్ఞప్తిచేసింది.

సరిహద్దులలో చైనా అధికారులు జరిపిన చర్యలకు తన నిరసనను కూడా కార్యవర్గం తెలియ జేసింది.

ఎంత రెచ్చగొట్టినాగూడా పడకుండా నిగ్రహంతో ప్రవర్తిస్తున్న భారత ప్రభుత్వాన్ని కార్యవర్గం అభినందించి భారత ప్రభుత్వానికి సంపూర్ణ సహకారం అందజేయగలమని తీర్మానించింది.

గమనిక

అత్తరును (ఇంట్లు, స్థలములు మొదలైనవి) అమ్మదలచినగాని, కొనదలచినగాని వెంటనే మాతో సంప్రదించండి.

ది మోడరన్
గవర్నమెంట్ & పబ్లిక్ ఆక్షనర్స్
మాలకుంటరోడ్, హైదరాబాద్
ఫోన్: 5637.

చైతన్యవంతమైన ఆర్థిక వ్యవస్థ

సరిహద్దు సంఘటనల దృష్ట్యా తక్షణావసరమని ప్రధాని నెహ్రూ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 3

హెచ్చు స్థాయిలో ప్రణాళికా కార్యక్రమాలను త్వరిత గతిలో అమలు జరిపి దేశీయ ఆర్థిక వ్యవస్థను బలీయం చేయడం తక్షణావసరమన్న విషయం సరిహద్దు సంఘటనల వల్ల స్పష్టమైనదని ప్రధాని నెహ్రూ నేడిక్కడ విలేఖరుల సమావేశంలో అన్నారు.

భారీ పరిశ్రమల నిర్మాణం, వ్యవసాయోత్పత్తులను పెంచడం అన్నవి మరి కూడా ఈ మధ్య సంఘటనల వల్ల రుజువైనదని ఆయన అన్నారు.

వ్యవసాయ కార్యక్రమాలలోను ప్రణాళిక పరిమాణంలోనూ ప్రభుత్వానికీ, భారతీయ వామపక్ష మండలికీ అభిప్రాయ భేదాలున్నాయనీ, వ్యవసాయ కార్యక్రమాలను నిర్లక్ష్యం చేయ్యడం ప్రస్తుత పరిస్థితులలో అసాధ్యమనీ శ్రీ నెహ్రూ అన్నారు.

మనకున్న వనరులు పరిమితమైనవనీ, ఆ వనరులను వీలయినంత లాభసాటిగా వినియోగించుకొనడమే మన ప్రణాళికల లక్ష్యమనీ, సిద్ధాంతాల కంటె వాస్తవ పరిస్థితులకే అధిక ప్రాధాన్యత ఇవ్వబడుతుందనీ ప్రధాని వివరించారు.

మన దేశంలో ప్రస్తుతం యుద్ధ పరిస్థితి లేకపోయినా, ఆర్థికంగా త్వరలో పురోగమించ వలసిన అవశ్యకత అంతకంటె తీవ్రంగా ఉందని ప్రధాని వివరించారు. ఇప్పటి వరకూ మన ఆర్థిక వ్యవస్థ మందగతిలో ఉందనీ, ప్రస్తుతం ఎక్కువ వేగంతో పురోగమించడానికి వీలయిన దశను చేరుకున్నామనీ, స్వయం చాలితమూ, స్వయం పోషకమూ అయిన ఆర్థిక వ్యవస్థను మనం నిర్మించుకోవాలనీ ప్రధాని అన్నారు.

పారిశ్రామికీకరణ వల్లనే పాశ్చాత్య దేశాలు ప్రజల జీవన ప్రయాణాలను వృద్ధి చేయ గలిగాయనీ, అందువల్ల ఇండియాలో కూడా భారీ పరిశ్రమలను స్థాపించవలసిన అవశ్యకత చాలా ఉందనీ, ఈ కార్యక్రమాన్ని అమలు చేయడంలో సిద్ధాంత విషయాలకు గాక హేతువాదానికీ, వాస్తవ పరిస్థితికీ ప్రాధాన్యత ఇవ్వబడుతుందనీ ప్రధాని అన్నారు.

సోషలిజాన్ని గురించి శ్రీ బిర్లా వెల్లడించిన అభిప్రాయాలను ఒక విలేఖరి ప్రస్తావించగా, ఈ విషయంలో ఆయనతో అభిప్రాయ భేదాలు ఉండడం సహజమని శ్రీ నెహ్రూ అన్నారు. ప్రస్తుత పరిస్థితిలో ప్రభుత్వంలో కొందరు సమాజవాదక పోకడం అన్న ప్రస్తావనే లేదనీ ప్రస్తుత పరిస్థితులలో జాతీయ భావం అభిప్రాయ భేదాలను మరుగుపరచి, దేశ రక్షణకు అందరినీ పురికొల్పుతుందనీ ఆయన అన్నారు.

ఇండియాకు వ్యతిరేకంగా చైనా ప్రచారం

పాకిస్తాన్‌లో కరపత్రాలు

కరాచీ, డిసెంబర్ 2

భారతదేశాన్ని సామ్రాజ్య కాంక్షగల దేశంగా చిత్రించే కరపత్రాలనూ ఇతర సాహిత్యాన్ని పాకిస్తాన్‌లోని పత్రికలకు, వ్యక్తులకు చైనా భారీ ఎత్తున సరఫరా చేస్తున్నది.

ఈ ప్రచార పత్రాలలో చాలా భాగం కొలంబో నుంచి, కొద్ది భాగం సింగపూర్ నుంచి పోస్టులో పంపబడుతున్నాయి.

అయితే చైనా ప్రకటనలలోని ఒక ముక్కనైనా పాకిస్తాన్ పత్రికలు ప్రకటించలేదు. పాకిస్తాన్ పత్రికా రచయిత ఒకరు ఈ విషయంపై వ్యాఖ్యానిస్తూ ఇండియా, పాకిస్తానుల మధ్య వివాదాలున్నప్పటికీ చైనా దురాక్రమణ పట్ల తమకు ఎంతమాత్రం సానుభూతి లేదని వివరించారు.

భారత వ్యతిరేక సాహిత్యాన్ని కమ్యూనిస్టు చైనా ఏజంట్లు పాకిస్తాన్‌లో ప్రచారం చేస్తున్నారన్న విషయాన్ని మాత్రమే ఒకటి రెండు పత్రికలు ప్రకటించాయి.

టిబెట్ సమస్య పట్ల ఆసియా రాజ్యాల వైఖరి

ప్రధాని నెహ్రూకు శ్రీ గుహ వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 2

టిబెట్ సమస్య పట్ల ఆగ్నేయ ఆసియా రాజ్యాలు వెలిబుచ్చిన అభిప్రాయాలను అఖిలభారత టిబెట్ మహాసభ కార్యదర్శి శ్రీ సమర్ గుహ నేడు ప్రధాని నెహ్రూకు నివేదించారు. శ్రీ గుహ 6 వారాలపాటు ఆ రాజ్యాలలో పర్యటించి తిరిగి వచ్చారు. ఆయన రాష్ట్రపతిని కూడా కలుసుకోగలరని తెలుస్తున్నది. ఈ రాజ్యాలలోని ప్రజలు టిబెట్ లోనూ, భారత సరిహద్దులలోను చైనా అనుసరిస్తున్న విధానాల పట్ల ఆందోళనను వ్యక్తం చేసినట్లు శ్రీ గుహ అన్నారు. ఆగ్నేయ ఆసియా దేశాలలో చైనా తన ప్రభావ ప్రభావాన్ని చాలా మంచు కోల్పోయిందని శ్రీ గుహ అన్నారు.

Edited by K. S. Subrahmanyam, published by Smt. Sita Yudhvir, and printed at the Janatha Trust Press, Gandhi Bhavan, Mukaramjahi Road, Hyderabad.

ముస్లిం వఖఫ్ బోర్డు సభ్యుల నియామకం

శ్రీ ఎం. ఎ. ఖాన్ విజ్ఞప్తి

హైదరాబాద్, డిసెంబర్ 3

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వఖఫ్ బోర్డును ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించి నందుకు ఆంధ్రప్రదేశ్ నేషనలిస్టు ముస్లిం మజ్లిస్ అధ్యక్షుడు డాక్టర్ ఎం. ఎ. ఖాన్ నేడు హర్షాన్ని ప్రకటించారు. ఈ బోర్డు వల్ల ముస్లిం ప్రజానీకం లాభపడాలంటే దేశభక్తులు, సేవానిరతులు అయిన వ్యక్తులను మాత్రమే దీనిలో సభ్యులుగా వేయాలని ఆయన అన్నారు.

ఒక పత్రికా ప్రకటన చేస్తూ శ్రీ ఖాన్ ఇలా అన్నారు:

"దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీ అనగాని భగవంతరావు నవంబర్ 26 నాడు ఆంధ్రప్రదేశ్ అంతటికీ స్వీకరణలోనే (ముస్లిం వఖఫ్) ముస్లిం దేవ ధర్మాదాయ సంస్థను నెలకొల్పనున్నట్లు ప్రకటన చేశారు. ముస్లిం ప్రజానీకానికి ఇది సంతోష వార్త. ముస్లిం దేవ ధర్మాలయాలన్నీ సుఘటిత పరచి, ప్రభుత్వ అధ్యర్యంక్రింద వఖఫ్ ద్వారా నిర్వర్తించిన సామాన్య ముస్లిం ప్రజానీకానికి కలిగే లాభాలను 1951 నుంచి మదరాసు ఉమ్మడి ప్రభుత్వానికి కూడా విన్నవించుకొన్నాం. ఆంధ్రరాష్ట్ర అవతరణ అనంతరం 1954 లో శ్రీ నీలం సంజీవ రెడ్డికి ముస్లిం వఖఫ్ సంస్థను ఏర్పాటు చేయవలసిన అవసరాన్ని తెల్పుకొన్నాం. అవసరం వచ్చినప్పుడు తగు ఏర్పాట్లు చేస్తామని వారు హామీ ఇచ్చారు. 1958 జనవరి 20 వ తేదీన నేషనల్ ముస్లిం వఖఫ్ సంస్థ తరపున రాయబారవర్గం వెళ్ళి నివేదికను శ్రీ భగవంతరావుకు సమర్పించుకొన్నది. 1959 ఆగస్టు 7 నాడు లోక్‌సభలో వఖఫ్ చట్టానికి ఖాన్ బహదూర్ రాష్ట్ర విధుల పరిధిలోనిదిగా ఒక సవరణ ప్రతిపాదించబడి, ఆమోదించటం జరిగినది. ఆ సవరణను రాజ్యసభ కూడా ఆమోదించటంతో ఈ చట్టాన్ని రాష్ట్రంలో అమలు పరచడానికి ఉన్న అవరోధం తొలగిపోయినది.

ముస్లిం ప్రజానీకానికి పైవిధంగా ఏర్పాటు సదుపాయములు ఉదురుతూంటే ప్రభుత్వం నిర్ణయించే బోర్డు సభ్యులను జాగ్రత్తగా ఆలోచించి స్వాతంత్ర్య సిద్ధి ముందునుంచి దేశం కోసం పాటుపడిన దేశభక్తులను, యువకులను నిర్ణయించి, వఖఫ్ చట్టము యొక్క ఆశయాలను పరిపూర్ణ గలరని విజ్ఞప్తి చేస్తున్నాను."

ఆర్థిక విప్లవంలో అంబర్ చర్కా స్థానం

మంత్రి రంగారెడ్డి అభిప్రాయం

మహబూబ్‌నగర్, డిసెంబర్ 3

దేశ ఆర్థిక వ్యవస్థలో విప్లవాన్ని తీసుకరావడానికి అంబర్ చర్కాను గల ప్రాధాన్యతను గురించి మంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డి ఇక్కడ వివరించారు.

ఇచ్చటి అంబర్ చర్కా విద్యాలయములో శిక్షణను పూర్తి చేసిన మూడవ బృందం విద్యార్థుల సమావేశంలో శ్రీ రెడ్డి ప్రసంగించారు.

ఆంధ్ర ప్రాంతంలోని స్త్రీలలో అధిక సంఖ్యాకులు అంబర్ చర్కా ప్రయోజనాలను వినియోగించుకొనగా తెలంగాణాలోని స్త్రీలలో సగం మంది మాత్రమే ఈ ప్రయోజనాలను వినియోగించుకుంటున్నారని ఆయన అన్నారు. ఖాదీ వస్త్రం ఇంటింటికీ పాకాలనీ, కుటీర పరిశ్రమలు అభివృద్ధి కావాలనీ, ఆయన అన్నారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ పి హనుమంతరావు మంత్రికి స్వాగత మిచ్చారు. సర్వోదయ కార్యకర్త శ్రీ వి యస్ రావు, శ్రీ క్వయూమ్, శ్రీ హసన్ ఖాన్‌లు కూడా మాట్లాడారు.

లండన్ మార్కెట్‌లో ప్రపంచ బ్యాంక్ రుణం

యూజిన్ బ్లాక్ వెల్లడి

లండన్, డిసెంబర్ 2

లండన్ మార్కెట్‌లో ప్రపంచ బ్యాంక్ ద్రవ్యం సేకరించనున్నట్లు ప్రపంచ బ్యాంక్ అధ్యక్షులు యూజిన్ బ్లాక్ నేడు వెల్లడించారు. లోగా 1951 లోను, 1954లోను మొత్తం కోటి పౌనులు ప్రపంచ బ్యాంక్ యీ లండన్ మార్కెట్‌లో వసూలు చేసింది. బ్రిటిష్ కామన్వెల్తు దేశాలకు, పాలిత దేశాలకు ఎక్కువగా ప్రపంచ బ్యాంక్ రుణాలు యిస్తున్నదనీ, యింతవరకు 53 కోట్ల పౌనులు యీ విధంగా రుణం యివ్వబడిందనీ, ఇది బ్రిటన్‌కు ఒక విధంగా లాభదాయకమనీ శ్రీ బ్లాక్ అన్నారు.

సింహళంలో మరణ శిక్షల పునరుద్ధరణ

కొలంబో, డిసెంబర్ 2

హత్య, ఆత్మహత్యా ప్రయత్నం మొదలైన నేరాలకు మరణ దండన విధించడానికి అవకాశం కలిగించే ఒక బిల్లును సింహళ సెనేట్ నేడు ఆమోదించింది.

ఈ బిల్లును ప్రజాసభ గత వారమే ఆమోదించింది. సెనేటు కూడా ఈ బిల్లును ఆమోదించడంతో గవర్నరు జనరల్ ఆమోదముద్రను పొందగానే ఈ బిల్లు చట్టం అవుతుంది. ఈ బిల్లు ఆమోదించబడడం వల్ల మాజీ ప్రధాని భండారునాయకే హత్య సందర్భంలో విధించబడిన అత్యవసర పరిస్థితి తొలగిపోవడం జరుగుతుంది.

ఫ్రాన్స్-ఆల్జీరియాల మధ్య చర్చలు

సమితిలో ఆసియా, ఆఫ్రికా రాజ్యాల తీర్మానం

న్యూయార్క్, డిసెంబర్ 2

ఆల్జీరియాలో స్వయం నిర్ణయ హక్కును అమలు చేయడానికి సంబంధించి పరస్పరం గురించి చర్చలు జరపవలసినదిగా ఫ్రాన్స్, ఆల్జీరియాలకు విజ్ఞప్తి చేసే ఒక తీర్మానాన్ని నేడు ఆసియా, ఆఫ్రికా రాజ్యాలు సమితిలో ప్రతిపాదించాయి.

ఈ విషయంలో ఎటువంటి తీర్మానాన్ని సమితి చెయ్యడం న్యాయమని ఫ్రాన్స్ సన్నిహిత రాజ్యాలైన బ్రిటన్, అమెరికాలు పొచ్చరిక జారీ చేసిన తర్వాతనే ఈ తీర్మానం ప్రతిపాదన బడింది.

అమెరికా ప్రతినిధి డిక్సన్ ఈ సందర్భంలో మాట్లాడుతూ తీర్మానంలోని పదజాలం ఎంత సున్నితంగా ఉన్నప్పటికీ కూడా ఇటువంటి తీర్మానం వల్ల ప్రయోజనం ఏమీ ఉండదనీ, అంతేగాక ప్రస్తుత పరిస్థితిని క్లిష్టం చేస్తుందనీ అన్నారు.

అమెరికా ప్రతినిధి మాట్లాడుతూ ఈ సమయంలో అత్యంత జాగరూకతతో వ్యవహరించడం అవసరమనీ, ఈ తీర్మానం వల్ల ఈ సమస్యలో బయటి వారి ప్రమేయానికి అవకాశం కలిగి ప్రత్యక్ష సమాలోచనలకు అవరోధం కలుగుతుందనీ అన్నారు.

బెల్జియం ప్రధాని మాట్లాడుతూ ఆల్జీరియా-ఫ్రాన్స్‌ల మధ్య సంబంధాలను దెబ్బతీయడమే ఈ తీర్మాన లక్ష్యమనీ, ఆల్జీరియాలో హింసా చర్యలకు స్వస్తి చెప్పడమే కాక ఫ్రాన్స్, ఆఫ్రికా జాతీయ వాదాల మధ్య రాజీ కుదరడం అవసరమనీ అన్నారు. ఆల్జీరియా జాతీయ వాదాన్నీ, ఆల్జీరియా ప్రజల స్వాతంత్ర్య కాంక్షనూ ఫ్రాన్స్ గుర్తించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

బొంబాయిపై అఖిల పక్ష సమావేశం

(1వ పేజీ తరువాయి)

రణ సాధ్యం కాదని తాను భావిస్తున్నట్లు ప్రధాని నేడు విలేఖరుల గోష్ఠిలో వెల్లడించారు. ఈ విషయంలో వీలైనంత ఏకాభిప్రాయాన్ని సాధించాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నదని ఆయన అన్నారు. ఇప్పటి వరకు ఈ విషయాన్ని ప్రభుత్వ స్థాయికి తీసుకొని రాకుండానే కొంత అభివృద్ధిని సాధించగలిగామనీ, ఈ విషయం పార్లమెంటులో చర్చకు వచ్చినప్పుడు అన్ని పక్షాల నాయకులూ తమ సూచనలను తెలియ చేయవచ్చునీ ప్రధాని అన్నారు. ఈ విషయంలో అన్ని నిర్ణయాలకూ ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించక తప్పదని ఆయన అన్నారు.

రేషన్‌లిస్ట్ అసోసియేషన్ అధ్వర్యాన సభ

హైదరాబాద్, డిసెంబర్ 3

రేషన్‌లిస్టు అసోసియేషన్ అధ్వర్యాన ఈ నెల 6 వ తేదీన థియాసాఫికల్ హాలులో (హనుమాన్ టేక్డీ) 3-30 గంటలకు మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. శ్రీదేవి విద్యా సమస్యలపై ఉపన్యసిస్తారు. ఎగువసభ సభ్యుడు శ్రీ అశాఉల్ రెహమాన్ అధ్యక్షత వహిస్తారు.

నెల్లూరు జిల్లా పరిషత్తు ప్రారంభం

నెల్లూరు, డిసెంబర్ 3

ప్రజలందరి మంచి కోసం, జిల్లా అంతటి అభివృద్ధి కోసం ఐక్యంగా పనిచేయాలని రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి నిన్న సాయంకాలం నెల్లూరు జిల్లా పరిషత్తుకు ప్రారంభోత్సవం చేసిన సందర్భంలో సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

ది నిజామ్ సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్

(హైదరాబాద్-దక్కన్‌లో నెలకొల్పబడినది)

ప్రకటన

1959 జూన్ 30 తేదీతో అంతమయ్యే సంవత్సరానికి ప్రిఫరెన్స్ షేర్ హోల్డర్లకు దిగువ విధంగా డివిడెండును నిజామ్ సుగర్ ఫ్యాక్టరీ డైరెక్టర్ల బోర్డు మంజూరు చేసినది:

1. ఆదాయపు పన్ను చట్టంలోని 18 (3 ఇ) సెక్షనులో పేర్కొన్న ప్రకారం పన్నును తగ్గించడానికి లోబడి ఐదు శాతం క్యూములేటివ్ ప్రిఫరెన్స్ షేర్లపై డివిడెండు.
2. ఆదాయపు పన్ను చట్టంలోని 18 (3 ఇ) సెక్షనులో పేర్కొన్న ప్రకారం పన్నును తగ్గించడానికి లోబడి, నాలుగు శాతం క్యూములేటివ్ ప్రిఫరెన్స్ షేర్లపై డివిడెండు.

కంపెనీ యొక్క ట్రాన్స్‌ఫర్ పుస్తకాలు, 1959 డిశంబరు 19వ తేదీ శనివారం నుంచి 1959 డిశంబరు 23వ తేదీ సోమవారం వరకు రెండు రోజులు కలుపుకొని, మూసి ఉంచబడును. పైన తెలిపిన ప్రకారం 1959 డిశంబరు 30 వ తేదీ బుధవారం నాడుగాని, ఆ తర్వాతగాని హైదరాబాద్‌లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో చెల్లించబడును. 1959 డిశంబరు 18వ తేదీ శుక్రవారం రోజు ఆఖరున కంపెనీ సభ్యుల రిజిస్టరులో ఏ వాటా దారుల పేర్లు ఉంటే వారికి డివిడెండ్ వారెంట్లు పోస్టు ద్వారా పంపబడును.

"మసరత్ మంజిల్"
అబిడ్‌రోడ్,
హైదరాబాద్-ద.
తేదీ 1959 డిశంబరు 3

బోర్డు ఆదేశానుసారం
ఫర్ ది నిజామ్ సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్
(సం.) కె. ఐ. విద్యాసాగర్
ఆపరేటివ్ డైరెక్టర్

అమ్మకమునకు సిద్ధముగా నున్నవి!

ఆంధ్రప్రదేశ్ డైరి 1960

అందరికీ ఉపయోగకరమైనది.

శ్రీరామా బుక్ డిపో, సికింద్రాబాద్.

హైదరాబాద్ మ్యునిసిపల్ కార్పొరేషన్

వేలం ప్రకటన

ఇందిమూలముగా ప్రకటించడమేమనగా, లింగంపల్లి మార్కెట్ పక్కనుగల ఖాళీ స్థలమందలి 13 పరిశ్రోత్త మర్చెంట్ (మెయిన్‌రోడ్డుపై 7, ఆవరణ సోరల రోడ్ కిటాయింపుకు సిద్ధంగా ఉన్నాయి. అనేక దరఖాస్తులు వచ్చి ఉన్నందువల్ల, ఈ మర్చెంట్ అద్దె పాటకు 1959 డిశంబరు 15 వ తేదీన ఉదయం 11 గంటలకు వేలం జరగాలని నిశ్చయించబడినది. ఇతర షరతులు, నిబంధనలు 15-10-1959 న ప్రచురింపబడిన విధంగానే ఉంటాయి.

ఇతర వివరాలను దరఖాస్తుపాలో నున్న హైదరాబాద్ మ్యునిసిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయం (మార్కెట్లు, కసాయి దుకాణాల విభాగం)లో పనివేళలందు పొందవచ్చును.

సి. ఎస్. శాస్త్రి, ఐ. ఏ. ఎస్.,
కమిషనర్, హెచ్. ఎం. సి.

రేపు మధ్యాహ్నం 2-30 గంటలకు

బ్రహ్మాండమైన విడుదల!

ఆంధ్ర ప్రదేశ్ అంతటా ఘనవిజయంగా ప్రదర్శన సాగుతున్న చిత్రం ఎప్పుడు మీ హృదయాలు చూరగొనటానికి వస్తోంది. అందరి అభిరుచులకు తగిన చిత్రం...

విఠల్ ప్రొడక్షన్స్ వారి

పెళ్లి మీద పెళ్లి



నటీనటులు: కృష్ణకుమారి, నగేష్, మూర్తి, పద్మ, మీనాకుమారి, మిక్కిలినేని, టి. సుబ్బారావు, పెరుమాళ్లు, రమాదేవి.

దర్శకుడు: బి. విఠలాచార్య

సాగర్ హైదరాబాద్ | రాజేంద్ర సికింద్రాబాద్ | మార్కండేయ వరంగల్

[Trupix] — ఈస్ట్ ఇండియా రిలీజ్ —

ప్రభాత్ హైదరాబాద్ | అలంకార్ సికింద్రాబాద్

నేడు మధ్యాహ్నం 2-25 గంటలకు బ్రహ్మాండమైన విడుదల!

మహోజ్వల చిత్రం—అనుపమాన కథావస్తువుతో మీకు ఉత్తమ వినోదాన్నిచ్చే చిత్రం...

"సుందరుడు" వంటి చిత్రాన్ని నిర్మించిన ఎమ్. ఏ. వి. పిక్చర్స్ వారు, ఆంధ్రుల అభిమాన వ్యక్తి అల్లూరి సీతారామరాజు కథను ఇందులో ప్రత్యేక శ్రద్ధతో చిత్రీకరించారు.....నేడే చూడండి!



ఆలుమగలు

(తెలుగు)

[illegible] బాబు, రాజు, [illegible]

మాటలు-పాటలు: ఆత్రేయ | దర్శకత్వం: కె. ప. [illegible] | నిర్మాత: కృష్ణారావు

కమల్-హైదరాబాద్ | చిత్ర-సికింద్రాబాద్ | రామా-వరంగల్

[TRUPIX] — ప్రభాత్ పిక్చర్స్ రిలీజ్ —